వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 97 విశాఖపట్నం, 22 జనవరి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## శ్రీవారి ఆలయం డ్రోన్ విజువల్స్‌పై టీటీడీ సీరియస్



**తిరుపతి:** తిరుమల శ్రీవారి ఆలయానికి సంబంధించి డ్రోన్ దృశ్యాల ఘటనపై టీటీడీ సీరియస్ అయింది. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. వివరాలు.. స్వామి వారి ఆలయానికి సంబంధించినదంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతోంది.

టీటీడీ భద్రత సిబ్బంది కళ్లుగప్పి... ఓ డ్రోన్ స్వామి వారి ఆలయం పై చక్కర్లు కొట్టినట్టు తెలుస్తోంది. సెక్యూరిటీ పరమైన ఆంక్షలు ఉండి స్వామి వారి ఏరియల్ వ్యూ ను బయటకు రాకుండా చూసుకుంటుంది టీటీడీ. అయితే ఓ ప్రైవేట్ యూట్యూబ్ ఛానెల్ చేసిన నిర్వాకం మాత్రం ఇప్పుడు కలకలం రేపుతోంది.

డ్రోన్ రైడర్ 1 అనే యూట్యూబ్ ఛానెల్ లో పోస్టింగ్ తేదీ ప్రకారం నవంబర్ 13 2022లో వీడియో అప్‌లోడ్ అయినట్లుగా తెలుస్తోంది. అనంతరం అదే వీడియోని ఐకాన్ ఫాక్స్/ ఐకాన్ అనే యూట్యూబ్ ఛానెల్ లో జనవరి 07, 2023లో పోస్ట్ అయినట్లు డిస్క్రిప్షన్ లో కనపడుతోంది. ఇక గృహశ్రీనివాస అనే ఇన్‌స్టాగ్రాం అకౌంట్ లో అదే వీడియోని పోస్ట్ చేశారు.

**క్రిమినల్ కేసులు పెడుతున్నాం..**

శ్రీవారి ఆలయంపై భాగంలో గానీ, పరిసరాల్లో గానీ విమానాలు, డ్రోన్ లు తిరిగేందుకు అనుమతులు లేవు.. ఆగమ సలహామండలి సూచన మేరకూ ఆలయంపై విమానాలు, డ్రోన్ లు నిషేధం ఉందని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నిన్న సోషల్ మీడియాలో స్వామి వారి ఆలయం డ్రోన్ ద్వారా చిత్రీకరించిన వీడియో చక్కర్లు కొడుతుందని తెలిసిందని, టీటీడీ విజిలెన్స్ అధికారులు (మిగతా 2లో)

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ డా. ఎ .మల్లికార్జున అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈనెల 19 వ తేదీ నాటికి సింగిల్ డెస్క్ పోర్టల్లో 152 దరఖాస్తులు రాగా అందులో 121 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించామని, 4 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 27 దరఖాస్తులు ఎస్.ఎల్.ఎ పరిధిలో పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. గాజువాక లో నిర్మిస్తున్న కార్మిక రాజ్య భీమా ఆసుపత్రికి సంబంధించి అన్ని అనుమతులు సత్వరం మంజూరు చేయాలని జీవీఎంసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గాజువాక ఆటోనగర్ లో వివిధ పరిశ్రమలకు జీవీఎంసీ ద్వారా త్వరలోనే నీటి సరఫరా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆటోనగర్ లో కోల్ ట్రేడింగ్ యూనిట్ వేరొక ప్రాంతానికి మార్చుటకు సంబంధిత యాజమాన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు . పెందుర్తి మండలం గుర్రంపాలెం లో IALA ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మధురవాడ ఐ టి పార్క్ నందు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని , ఐ టి ఉద్యోగులు కొరకు బస్ ఏర్పాటుకు ఆర్.ఎం ఆర్.టి.సి కి సూచించినట్లు చెప్పారు . 23 మంది పారిశ్రామిక వేత్తలకు రూ. 85,28,444/- ప్రోత్సాహకాలు మంజూరు చేసినట్లు తెలిపారు . జిల్లాలో IIPE 2015-20 కేటగిరీ క్రింద ఎమ్.ఎస్.ఎమ్.ఇ ఆన్లైన్ లో నమోదు కాబడిన 10 క్లైయిములకు గాను రూ.51,03,913/- , IDP 2020-23 కేటగిరి క్రింద ఆన్లైన్ లో నమోదుకాబడిన 9 క్లైయిములకు గాను రూ.43,53,490/- ప్రోత్సాహకాలు సిఫార్సు చేయబడినవని తెలిపారు. గాజువాకలో ఆటోనగర్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించాలని ఏపీఐఐసి, ఐలా అధికారులను ఆదేశించారు . ఐ లా సిఎస్సార్ నిధులతో ఆటోనగర్ లో అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని , పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి కాలుష్య ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీఐఐసికి (మిగతా 2లో)

## డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి



**విజయనగరం:** రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణనష్టం జరగకుండా నివారించడమే రోడ్డు భద్రత వారోత్సవాల ప్రదానోద్దేశ్యమని జిల్లా రవాణా అధికారి వడ్డి సుందర్ అన్నారు. స్వచ్చత పక్వాడ కింద నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక లంకాపేటలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులను విస్తరించడం, రోడ్లకు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణం వంటి ఎన్నో చర్యలు చేపడుతోందన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో లారీల కారణంగా జరుగుతున్నవి తక్కువ శాతం మాత్రమేనని అయినప్పటికీ లారీ డ్రైవర్లు వాహనం నడిపేటపుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. లారీ డ్రైవర్లలో కేవలం 5 శాతం మంది మాత్రమే క్రమశిక్షణ పాటించక వాహన ప్రమాదాలకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. లారీ డ్రైవర్లు వ్యక్తిగత క్రమశిక్షణ పాటించి, చెడు అలవాట్లకు దూరంగా వుండటం, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత కలిగి వుండటం ద్వారా ప్రమాదాలు నివారించడం, తగ్గించడం సాధ్యమవుతుందన్నారు.

లారీ డ్రైవర్లు సుదూర ప్రాంతాలకు వాహనాలు నడుపుతున్న కారణంగా తగినంత విశ్రాంతి లేక ప్రమాదాలకు గురువుతున్నారని ట్రాఫిక్ డి.ఎస్.పి. ఎల్.మోహనరావు అన్నారు. దూర ప్రాంతాలకు వాహనాలు రోజుల తరబడి నడిపేటపుడు డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకోవడం అవసరమని చెప్పారు. విశ్రాంతి లేకుండా వాహనాలు (మిగతా 2లో)

## జి-20 సదస్సు ఏర్పాట్లపై నగర మేయర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి నెలలో జరిగే జి-20 సదస్సు ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జివిఎంసి ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ పి రాజాబాబు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జివిఎంసి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్చి 28, 29 తేదీలలో ప్రతిష్టాత్మకంగా జరగబోయే జి-20 సదస్సు ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని ముఖ్యంగా ఏ శాఖ చేయవలసిన పనులు ఆ శాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించి పనులు పూర్తి చేయాలన్నారు. సుమారు 40 దేశ, విదేశాల నుండి 200 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రోటోకాల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని వారు ఏ ఏ ప్రాంతాలలో ఆతిధ్యం ఉంటారో ఆయా ప్రాంతాలను జోనల్ అధికారులు నిశితంగా పరిశీలించి ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్యం, విద్యుత్తు, రోడ్లు, నగర సుందరీకరణ లాంటి పనులతో పాటు పోలీసుల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ, వారి భద్రత లాంటి పనులు అందరూ ఒకే కుటుంబం లాగా కలసిమెలిసి పనిచేయాలని ఆదేశించారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జి-20 సదస్సుకు జివిఎంసి తరపున అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని ఒక ప్లాన్ ప్రకారం (మిగతా 2లో)



## (మొదటి పేజీ తరువాయిలు)

### శ్రీవారి ఆలయం డ్రోన్ విజువల్స్‌పై టీటీడీ సీరియస్

వెంటనే స్పందించి సోషల్ మీడియాలో పోస్టు చేసిన వారిని గుర్తించడం జరిగిందని అన్నారు.

హైదరాబాదుకు చేందిన ఓ సంస్థ డ్రోన్ ద్వారా చిత్రీకరించిన వీడియోను పోస్టు చేసినట్లు నిర్ధారణకు వచ్చామని, సోషల్ మీడియాలో పోస్టు చేసిన వారిపై క్రిమినల్ కేసు పెడుతున్నామని చైర్మన్ స్పష్టం చేశారు. దీనిపై టీటీడీ విజిలెన్స్ అధికారుల దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. డ్రోన్ ద్వారా తీసిన చిత్రాల, స్టిల్ ఫొటో గ్రాఫర్ ద్వారా చిత్రీకరించిన వీడియోనా, లేక పాత చిత్రాలతో త్రిడీ లాగా రూపొందించారా? అన్న దానిపై ఫోరెన్సిక్ ల్యాబ్ కి టెస్టింగ్ కోసం పంపామని అన్నారు.

రాబోయే నాలుగు, ఐదు రోజుల్లోనే దీనిపై ఓ క్లారిటీకి వస్తుందని, స్టిల్ కెమెరాతో ఫోటోలను మార్ఫింగ్ చేసి చిత్రీకరించినట్లు ప్రాధమిక విచారణలో వెల్లడైందని, త్వరలోనే దీనిపై వాస్తవాలు వెలికి తీసి భక్తుల ముందు ఉంచుతామని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

**ప్రధాన అర్చకుల స్పందన..**

డ్రోన్ వివాదంపై శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు కూడా స్పందించారు. డ్రోన్ కెమెరాలతో శ్రీవారి ఆలయ ఏరియల్ వ్యూ ను బంధించినట్లు సామాజిక మాధ్యమాలలో ప్రసారం అవుతుందని, సంప్రదాయంలో భాగంగా కొన్ని నియమనిబంధనలు అమలు చేస్తున్నామని, గుర్తు తెలియని వ్యక్తులు నియమనిబంధనలు అతిక్రమించి డ్రోన్ ద్వారా దేవాలయాన్ని చిత్రీకరించారని ప్రధాన అర్చకులు పేర్కొన్నారు.

దివ్య శక్తితో వెలసిన స్వామి వారి ఆలయంపై ఎగురరాదని కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. తిరుమల క్షేత్రం అంతా డ్రోన్స్, విమానాలను ప్రయాణించరాదనే నిబంధనలు ఆగమశాస్త్రం చెపుతోందన్నారు.

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: కలెక్టర్

సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సి.హెచ్.గణపతి, ఏపీఐఐసీ జెడ్ఎం రంగయ్య, ఐలా ఆటోనగర్ ప్రెసిడెంట్ బాలాజీ, చిన్న పరిశ్రమల ప్రెసిడెంట్ సాంబశివరావు , ఎం.ఎస్.ఎం.ఈ ఏడి శ్రీను, ఏపీ ట్రాన్స్కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్య శాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

నడిపినపుడే ప్రమాదాలకు ఆస్కారం వుంటుందని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ సంస్థ ప్రతినిధి మజ్జి అప్పారావు, రవాణా శాఖ అధికారులు దుర్గాప్రసాద్, లారీ యజమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జి-20 సదస్సు ఏర్పాట్లపై నగర మేయర్ సమీక్ష

ప్రతి అధికారికి కొన్ని బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని ఆయా పనులను ఆయా అధికారులు బాధ్యతతో చేయాలని అతిధులు ప్రయాణించే మార్గం అంతా పరిశుభ్రతతో పాటు పెయింటింగ్, విద్యుత్తు లాంటి పనులు పూర్తి చేయాలని, నగరంలో ఉన్న పర్యాటక ప్రాంతాలతో పాటు పార్కులను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో నిఘా ఉంచి వ్యర్థాలు వేయకుండా చూడాలన్నారు నగరంలో ప్లాస్టిక్ బ్యానర్లు ఏర్పాటు చేయకుండా క్లాత్ బ్యానర్ వాడే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాస రావు, ఎస్ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, డి సి(రెవెన్యూ) ఫణిరాం, కార్యదర్శి నల్లనయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి (అమృత్) విజయ భారతి, జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 25న జాతీయ ఓటర్ల దినోత్సవం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై ఆర్.డి.ఓ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆర్.సి.ఎం (జిల్లా కార్యాలయాల సమూహం) కాంప్లెక్స్ లో కార్యక్రమం జరగనుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. ఓటర్ల దినోత్సవంను వేడుకగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కళాశాల విద్యార్థుల బృందాలకు ఓటరు దినోత్సం భావనపై రంగోలి పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రంగోలిలో పాల్గొనే విద్యార్థి బృందాలు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం, ఓటింగ్ లో ఇవిఎం పాత్ర, పోలింగ్ బూత్ తదితర ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన అంశాలపై ముగ్గులు వేయాలని ఆమె సూచించారు. వేదిక వద్ద సెల్ఫి పాయింట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఓటరు ప్రతిజ్ఞ, ఉత్తమ బూత్ స్థాయి అధికారులకు ప్రశంసా పత్రాలు పంపిణీ, యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ, సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాజు, తహశీల్దార్ శివన్నారాయన, ఇతర సహాయ ఓటరు నమోదు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ జన్మదినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆదివారం రాష్ట్ర పరిశ్రమల ,వాణిజ్య ,ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ జన్మదినోత్సవం సంధర్భముగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు తెలిపారు. స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న వైసీపీ కార్యాలయంలో జరుగునున్న అమర్నాథ్ జన్మదిన వేడుకల్లో వైసీపీ శ్రేణులు అమర్నాథ్ అభిమానులు హాజరు కావలసిందిగా ఆయన కోరారు. ఉదయం 7 కి నూకాంబిక ఆలయం లో పూజలు నిర్వహించబడతాయని ఉదయం 9.30 కి కేక్ కటింగ్, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఎన్టీఆర్ వైద్యాలయం లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రొట్టెలు, పండ్లు జాన్సన్ బేబి కిట్లు పంపిణీ జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా జానకిరామరాజు కోరారు.అలాగే అనకాపల్లి మండలంలో అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు నేతృత్వంలో అమర్నాథ్ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే కసింకోట మండల పార్టీ నాయకులు అమర్నాథ్ జన్మదినోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికేఅనకాపల్లి పట్టణం మండలాలలో భారీ ఎత్తున అమర్నాథ్ జన్మదిన ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. మంత్రి అమర్నాథ్ జన్మదిన సందర్భంగా శనివారం రాత్రి 12 గంటలకు మిందిలో తమ స్వగృహంలో కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన కేకు కట్ చేస్తారని, ఆదివారం ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## రహదారి ప్రమాదాల తగ్గింపునకు ప్రణాళికాయుత చర్యలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్ అధ్యక్షతన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ (డీఎల్ఆర్ఎస్‌సీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవాణా, పోలీస్ అధికారులు జిల్లాలో రోడ్డు ప్రమాదాలు-కారణాలు, బ్లాక్ స్పాట్‌లు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, ఐఆర్ఏడీ యాప్ వినియోగం, క్షేత్రస్థాయి తనిఖీలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ మాట్లాడుతూ 2022, మార్చి నుంచి డిసెంబర్ వరకు పది నెలల కాలంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే మొత్తం 807 ప్రమాదాలు జరగ్గా 331 మరణాలు సంభవించాయని తెలిపారు. సగటున నెలకు 33 మంది మరణించారని, 87 మంది క్షతగాత్రులయ్యారని.. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. 59.12 శాతం మేర ప్రమాదాలు ద్విచక్ర వాహనాలతో సంబంధం ఉన్నవేనని.. అధిక వేగం, ఓవర్ టేకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితరాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రహదారి భద్రతపై ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. రహదారి ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఈ ఏడాది జనవరి 18-24వ తేదీ వరకు రహదారి భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవాణా, ట్రాఫిక్, పోలీస్, విద్య శాఖలు సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

హెల్మెట్ ధరించడంపై ప్రధానంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానంగా జాతీయ రహదారి-216పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున ఆ రహదారి వెంబడి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాల న్నారు. ఇందుకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి రహదారి ప్రమాదాన్నీ క్షుణ్నంగా విశ్లేషించి, కారణాలు తెలుసుకోవాలని.. ఇందుకు ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ (ఐఆర్ఏడీ) యాప్‌లో వివిధ శాఖలు నమోదు చేసిన వివరాలు, సంయుక్త తనిఖీ బృందాల నివేదికలను ఉపయోగించుకోవాలని

మోహన్ సూచించారు. రహదారి భద్రతపై ఈ నెల 28న ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, నగరపాలక సంస్థ తదితర శాఖల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం. శాంతిప్రభ, కాకినాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఇన్‌ఛార్జ్ డీఈవో డానియల్ రాజు, ట్రాఫిక్ సీఐ చైతన్యకృష్ణ, ఆర్‌టీవో పీవీ సాయిప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## గడప గడపకు సంక్షేమ పథకాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** :172వ రోజున 55వ సచివాలయం పరిధిలో గౌ, ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 3వ రోజున పెదభోగిలి పంచాయతీ, మెట్టి వీధి & గూడెం వీధి కాలనీలలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సీతానగరం కేంద్రం: పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం, పెదభోగిలి గ్రామ పంచాయతీ, మెట్టి వీధి %డ% గూడెం వీధి కాలనీలలో శనీవారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం 3వ రోజున నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పంచాయతీ ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు అంతా కలిసి ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం మెట్ట వీధి వద్ద నుంచి ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమాన్ని ప్రారంభించి బజారు వీధి మీదుగా గూడెం వీధులలో గల ప్రతీ ఇంటి గడప గడపకు వెళ్లి ప్రజలను నేరుగా వారి గడప వద్దనే కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బుక్లెట్లను వారికి అందచేసి వారు ప్రభుత్వము నుంచి పొందుతున్న సంక్షేమ పథకాలు అన్నీ సవ్యంగా అందుతున్నదే లేనిదీ అడిగి మరీ తెలుసుకుని వారికి అర్హత ఉండి ఇంకా ఏమైనా సంక్షేమ పథకాలు అందలేకుంటే వాటి వివరాలును అడిగి కనుక్కొని మండలం సచివాలయం ఉద్యోగులచే అక్కడికి అక్కడే నమోదు చేయించి వారికి ఉన్న అర్హతమేరకు వచ్చే నెలలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని పూర్తి హామీ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా కాలనీలలో గల సమస్యలను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వారికి బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఇంటికీ ప్రతీ ఒక్కరినీ ఆదుకుంటు, ఆసరాగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ మరొకసారి సీఎం గా ఆశీర్వదించి దీవించాలి అని గడప గడపణ ఎమ్మెల్యే ప్రజలను కోరుతూ వారి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీస్సులు స్వీకరించడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యతో పాటు మండల జెడ్పీటీసీ సభ్యులు మామిడి బాబ్జీ, వైస్ ఎంపీపీ తొడబండి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, బలగ శ్రీరాములు నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు పోల ఈశ్వర నారాయణ, టి వెంకట అప్పల నాయుడు, ఆర్వీ, ఎస్ రామకృష్ణ, కే రత్నాకర్, ఎక్స్ జెడ్పీటీసీ అంబటి కృష్ణం నాయుడు, స్థానిక ఎంపీటీసీలు సభ్యులు బురిడీ కుసుమ సూర్యనారాయణ, ఎస్ గౌరీకిరణ్, పలు గ్రామాల ఎంపీటీసీలు జీ బుజ్జి, ఎస్ నిర్మల, పాటూరి సత్యన్నారాయణ, ఎగిరెడ్డి శ్రీనివాసరావు, చల్లారపు జగదీశ్వరరావు, సర్పంచ్లు జే తీరజమ్మ, సిరికి మహేష్, బుడితి శ్రీనివాసరావు, కుర్మాన శ్రీనివాసరావు, జీ అన్నం నాయుడు, బలగ శ్రీనివాసరావు, అల్లు తిరుపతి నాయుడు, అధికారి నారాయణరావు, మఠ్రాపు దనుంజయ్ నాయుడు, జీ అప్పారావు, తెంటు రామారావు, బొన్నాడ తిరుపతిరావు, రాధాకృష్ణ, బి శ్రీహరి, వై వెంకట నాయుడు, బి భాస్కరరావు, పి తిరుపతిరావు, పి శ్రీనివాసరావు, సిహెచ్ కృష్ణ, బి ఉమామహేశ్వరరావు, పిఎసియేస్ చైర్మన్ సాకేటి కుర్మారావు, మండల కోప్షన్ ఎంపీటీసీ భషీర్, వైసీపీ నాయకులు అర్ వి కిషోర్ కుమార్, సురేష్ కుమార్, ఎస్ వెంకటరమణ, డి సింహాచలం, డి నాగరత్నం, బి సత్యన్నారాయణ, వై సివునాయుడు, బుడితి ముకుందరావు, వై రాధాకృష్ణ, బి జగన్నాథం, పి బలరాం, డి దానబాబు, ఉప సర్పంచ్ బి తిరుపతి రావు, జెఎసి కన్వీనర్ ఉపద్రష్ట సురేష్, సీనియర్ నాయకులు ముని మన్మధరావు, చుక్క రాంబాబు, ఎగిరెడ్డి గోపాల నాయుడు, మండల అధికారులు ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, ఏంఈఓ, ఏపిఓ, ఏపిఎం, ఎలక్ట్రికల్ ఏఈ, అర్ డబ్యుఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈ, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగాది నాటికి జగనన్న కోలనీ నిర్మాణాలు పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉగాది నాటికి జగనన్న కోలనీల నిర్మాణాలు పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు అధికారులను, సంబంధిత కాంట్రాక్టరులను ఆదేశించారు. శనివారం ఆయన ఎనిమిదవ జోన్ పెందుర్తి పరిధిలోని ముదబాక లో నిర్మిస్తున్న జగనన్న కోలనీని ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా ముదబాక లో ఫేజ్-1 లో 270 ఎకరాలు, ఫేజ్-2 లో 50 ఎకరాలలో ఇళ్ళు, నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, మొత్తం 6028 ఇళ్ళు మంజూరు అవ్వగా లబ్ధి దారులు స్వచ్చందంగా వచ్చి 5080 ఇళ్ళను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అలాగే 2653 మందికి ఎస్ హెచ్ జి ద్వారా లోన్లు పొందారని తెలిపారు. ప్రస్తుతం ఫేజ్-1 %డ% 2 లలో కలసి 330 ఇళ్లకు పునాదులు పూర్తి అయ్యాయని, మిగిలిన వాటికి పనులు మొదలు పెట్టి ఈ ఏడాది ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టరు లకు ఆదేశించారు. ఇళ్ళు నిర్మాణంలో నాణ్యత పాటించాలని, కాంట్రాక్టరులకు అవసరమయ్యే విద్యుత్, మంచినీరు, నీటి సంపులు, వాచ్మెన్ గది లాంటి మౌళిక వసతులు కల్పించాలని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి వారం పనులు పరిశీలన తో పాటు చేస్తున్న పనుల రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు.

ఈ పర్యటనలో డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్ పి రాజు, ఎఇ దీపక్, కార్యదర్శులు తదితరలు పాల్గొన్నారు.

### పంచాంగం

ఆదివారం 21-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : శు. పాడ్యమి రా. 01.04
నక్షత్రం : ఉత్తరాషాఢ ఉ. 08.08
వర్జ్యం : ఉ. 10.27 ల 11.59 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## దేవాదాయ అర్చకులు సిబ్బంది కోసం స్పందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా లో వివిధ దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులు, సిబ్బంది సమస్యలు పరిష్కారం కోసం, ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు స్పందన కార్యక్రమం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారు దేవస్థానం ప్రాంగణంలో ఉన్న జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం లో నిర్వహించడం జరుగుతుంది.. ఆరోగ్య శ్రీ కార్డులు పొందడం కొరకు గానీ, ఉద్యోగులు సర్వీస్ సమస్యలు గానీ, జీతాలు సమస్యలు గానీ నిబంధనలు మేరకు పరిష్కారం చూపడానికి దేవదాయ శాఖ ఉన్నతాధికారులు కూడా గట్టిగ చొరవ చూపుతున్నందున,, ఈ అవకాశం ఉద్యోగులు వినియోగించుకోవాలని జిల్లా దేవదాయ శాఖ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ కోరుతున్నారు.

## పొత్తులపై నాగబాబు సంచలన వ్యాఖ్యలు!

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. మరోమారు అధికారంలోకి రావాలని.. 175కి 175 సీట్లు సాధించాలని వైసీపీ ఉవ్విళ్లూరుతోంది. ఇంకోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే శాసనసభలో అడుగుపెడతానంటూ భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఇక జనసేనాని పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లో చీలనివ్వబోనని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో టీడీపీ%--%జనసేన కలసి పోటీ చేస్తాయనే చర్చలు ఊపందుకున్నాయి. ఇటీవల విజయవాడలో పవన్ కల్యాణ్ ను చంద్రబాబు హైదరాబాద్ లో చంద్రబాబును పవన్ కల్యాణ్ కలవడంతో పొత్తులపై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ఇటీవల శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగిన సభలో పవన్ మాట్లాడుతూ పొత్తులపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో తాజాగా జనసేన ముఖ్య నేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో జనసేన వీర మహిళలు కార్యకర్తల సమావేశానికి హాజరైన నాగబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

మరోసారి వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీ ఒక పార్టీయేనా.. అరాచకం దుర్మార్గం దౌర్జన్యం కలిస్తే వైసీపీ అంటూ నిప్పులు చెరిగారు.వచ్చే ఎన్నికల్లో పొత్తులు ఎవరితో అనేది పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటిస్తారని నాగబాబు తెలిపారు. పొత్తులు ఖరారు తరువాత ఎవరు ఎక్కడ పోటీ చేయాలో తెలుస్తుందని వివరించారు. వీరమహిళలు జన సైనికులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకోవడానికి కర్నూలు వచ్చానని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి జన సైనికులు బలంగా వున్నారన్న నాగబాబు.. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఇంఛార్జీలను నియమించాలని సూచించారు.తద్వారా పవన్ పొత్తులపై స్పష్టంగానే ఉన్నారని త్వరలో ఈ మేరకు ప్రకటన కూడా చేయబోతున్నట్లు నాగబాబు మాటల ద్వారా స్పష్టమవుతుందని అంటున్నారు. ఆ తర్వాత ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందనేదాని పైన క్లారిటీ వస్తుందంటున్నారు. మరోవైపు టీడీపీ- జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తే మరి బీజేపీ సంగతి ఏంటనే ప్రశ్న కూడా ఉదయిస్తోంది. ప్రస్తుతం జనసేన-బీజేపీల మధ్య పొత్తు ఉంది. బీజేపీ తమ కూటమిలో చేరితే సరి లేకుంటే జనసేన-టీడీపీ కలిసి సాగాలనేది పవన్ కల్యాణ్ అభిప్రాయమని టాక్ నడుస్తోంది.

# ప్రజా భాగస్వామ్యంతోనే... ప్లాస్టిక్ భూతానికి అంతం



**విజయనగరం:** పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేందుకు, వినియోగాన్ని తగ్గించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు కదులుతోంది. తయారీదారులు, అమ్మకందారులు, వినియోగదారులు భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 26 నుంచి జిల్లాలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీ, వినియోగం, విక్రయాల నిషేధానికి సంబంధించిన నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతోంది. తనిఖీలు నిర్వహించేందుకు, జరిమానాలు విధించేందుకు నోడల్ ఆఫీసర్లను, టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటి వరకు ప్లాస్టిక్ తయారీదార్ల అసోసియేషన్ సభ్యులతో, సంబంధిత విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పలు దఫాలు సమావేశాలు నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయటం గమనార్హం.

పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యాన్ని నష్టం కలిగించే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వినియోగాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 75, 122 నెంబర్లతో ప్రత్యేక జీవోలను తీసుకొచ్చింది. ఈ మేరకు జిల్లాలో తగిన చర్యలు ప్రారంభించారు. ఇటు అధికారులు, అటు ప్రజల భాగస్వామ్యంతో నిషేధం అమలు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. విజయనగరం మున్సిపాలిటీలో ఇప్పటికే టాస్క్ ఫోర్స్ కమిటీని, నోడల్ ఆఫీసర్‌ను నియమించారు. ఫ్లెక్సీలను పూర్తిగా నిషేధించాలని పేర్కొంటూ తయారీదార్లకు నోటీసులు కూడా జారీ చేశారు.

**ప్రత్యామ్నాయ మార్గం చూపుతూ.. ప్రత్యేక కార్యాచరణ**

ప్లాస్టిక్ వస్తువల నిషేధంలో భాగంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతోంది. ఇప్పటికే పలు చోట్ల చైతన్య సదస్సులు, అవగాహన ర్యాలీలు నిర్వహించింది. ఫ్లెక్సీ తయారీదార్ల అసోసియేషన్ సభ్యులతో సమావేశాలు, తయారీ యూనిట్లకు నోటీసులు జారీ ప్రక్రియలను ఇప్పటికే పూర్తి చేశారు. ప్లాస్టిక్ వస్తువులను నిషేధించటంతో పాటు వాటికి ప్రత్యామ్నాయ వస్తువులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. ప్రజలు ఇంటి నుంచి మార్కెట్‌కు లేదా ఇతర కొనుగోలు కేంద్రాలకు వెళ్లినప్పుడు గుడ్డ సంచులను తెచ్చుకోవాలని సూచించింది. మార్కెట్లో కూడా ప్లాస్టిక్ బదులు గుడ్డతో తయారు చేసిన సంచులు, బ్యానర్లు, ఇతర వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు ముమ్మరం చేసింది. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ముందుకు వెళుతూ ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ ప్లాస్టిక్ ను నిషేధించేందుకు కంకణం కట్టుకుంది.

**2027 నాటికి ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధన**

గత ఆగస్టులో విశాఖపట్టణంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ను 2027 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఆ మేరకు ప్రభుత్వం ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధాన్ని తెలుపుతూ జీవో నెం.75, సింగిల్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగ నిషేధాన్ని తెలుపుతూ జీవో నెం.522లను జారీ చేసింది. జీవోల్లో పేర్కొన్న నిబంధనల మేరకు జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ప్లాస్టిక్ వస్తువులను తయారు చేసినా, తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత బృందాలను ఏర్పాటు చేస్తోంది. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి నోడల్ అధికారులను నియమించేందుకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, 120 మైక్రాన్ల మందం కన్నా తక్కువ కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తయారు చేసినా, విక్రయించినా, ఇతర ప్రాంతాలకు భౌతికంగా గానీ, ఈ-కామర్స్ యాప్‌ల ద్వారా గానీ తరలించినా కఠిన చర్యలు తప్పవని ఇటీవల అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. వారంలో నాలుగు సార్లు తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు, జరిమానాలు విధించేందుకు కాలుష్య నియంత్రణ బోర్డు, జిల్లా పరిషత్, మండల పరిషత్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు, పంచాయతీ సెక్రటరీలకు అధికారాలు కల్పిస్తూ జీవో నెం.75 అవకాశం కల్పించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986లో పేర్కొన్న నిబంధనల మేరకు శిక్షలు కూడా ఖరారు చేసింది. దీని ప్రకారం తనిఖీలు చేసినప్పుడు తప్పు చేసినట్లయితే మొదటి తప్పుగా రూ.50 వేలు జరిమానా విధిస్తారు. రెండో సారి తప్పుకు పాల్పడితే రూ. లక్ష జరిమానా విధించటంతో పాటు సంబంధిత తయారీ యూనిట్‌ను లేదా విక్రయ దుకాణాన్ని సీజ్ చేస్తారు. అలాగే స్టాక్ ఉంచినా, ఇతర ప్రాంతాలకు తరలించినప్పుడు పట్టుబడినా మొదటి సారి రూ.25వేల జరిమానాతో పాటు ఒక్క కిలోకు రూ.10 చొప్పున అదనపు పెనాల్టీ కూడా పడుతుంది. రెండో సారి దొరికితే కిలోకు రూ.20తో పాటు, రూ.50 వేలు అధిక మొత్తంలో జరిమానా కూడా ఉంటుంది. పెద్ద స్థాయి దుకాణాల్లో అయితే మొదటి సారి రూ.20 వేలు, రెండో సారి రూ.40 వేలుతో పాటు దుకాణం సీజ్ చేస్తారు. రోడ్డు పక్కన ఉండే చిన్న స్థాయి దుకాణాల్లో దొరికితే మొదటి సారి రూ.2,500, రెండో సారి రూ.5 వేల జరిమానా విధించటంతో పాటు దుకాణం సీజ్ చేస్తారు.

**వీరివే పర్యవేక్షణ బాధ్యతలు**

ప్లాస్టిక్ ఫ్లెక్సీల వినియోగాన్ని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని, ఉత్పత్తిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు జిల్లాలో పలు విభాగాల అధికారులు పర్యవేక్షణ బాధ్యత వహించాల్సి ఉంది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పరిషత్, కాలుష్య నియంత్రణ విభాగం, విద్యా, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో నిషేధాన్ని అమలు చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ ఇటీవల జరిగిన సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆయా విభాగాల పరిధిలో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని, ప్రోత్సహించరాదని సూచించారు. శుభకార్యాలు, సదస్సులు, ర్యాలీల్లో ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను వినియోగించకుండా, ప్రదర్శించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు.

**గాలి నాణ్యతను కాపాడేందుకు చర్యలు**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎన్.క్యాప్ (నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం)లో భాగంగా జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో చూసినట్లయితే ఐస్ ఫ్యాక్టరీ నుంచి భాష్యం స్కూల్ వరకు దుమ్మూ ధూళి రేగకుండా రోడ్డుకు ఆనుకొని పేవ్‌మెంట్ నిర్మించారు. రోడ్డుపై ధూళిని తొలగించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చర్యల్లో భాగంగా ఆధునిక వసతులతో కూడిన వాహనాన్ని కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. ప్రధాన కూడళ్లలో వాటర్ ఫౌంటైన్లు నిర్మించారు. కాలుష్య కారకాలైన ప్రాంతాలను గుర్తించి గాలి నాణ్యతను కాపాడేందుకు తగిన చర్యలు ప్రారంభించారు.

**ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలి**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాలో చేపడుతున్న ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి ప్రజలు సహకరించాలి. వారిలో చైతన్యం వచ్చి పూర్తి స్థాయిలో సహకారం అందినప్పుడే ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టగలం. నిబంధనలు కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకున్నాం. ప్రత్యేక తనిఖీ బృందాలను నియమించాం. ఆయా బృందాలు నెలలో నాలుగు సార్లు ఆకస్మిక తనిఖీలు చేస్తాయి. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. వాటిని అమలు చేయటంలో రాజీపడే ప్రసక్తే లేదు. అందరూ సహకరించాలి.. భాగస్వామ్యం కావాలి.

# రూ. 7,665 విలువైన సరుకు జప్తు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6ఏ కింద ఏడు కేసులను విచారించి, సీజ్ చేసిన రూ. 7,665 విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహన యజమానికి రూ. 2 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. అదే విధంగా వంట గ్యాస్ సిలిండర్‌ను వ్యాపార అవసరాలకు వినియోగించిన దుకాణ యజమానికి రూ. 6 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఈ మొత్తం పౌర సరఫరాల ఖాతాకు జమవుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6 ఏ ప్రకారం కేసులు నమోదు చేసి, జాయింట్ కలెక్టర్ వారి కోర్టు ముందుంచుతారు. కేసుల్లో ప్రతివాదులను జాయింట్ కలెక్టర్ విచారించి.. తీసుకోవాల్సిన చర్యలకు, సీజ్ చేసిన సరుకులను ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీచేస్తారు.

# డి.ఎస్.చంద్రమౌళికి ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నిపుణుల బృందం సిఫార్సు మేరకు డి.ఎస్.చంద్రమౌళి సిద్ధాంత వ్యాసం "ఎక్స్‌పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ పోస్ట్ హీట్ ట్రీట్‌మెంట్ ఎఫెక్ట్ ఆన్ ద ప్రాపర్టీస్ ఆఫ్ ఫ్రిక్షన్ స్టిర్ ప్రాసెస్డ్ Al7075/SiC సర్ఫేస్ కాంపోజిట్స్'' జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ) విభాగంలో లభించినది. శ్రీ డి.ఎస్.చంద్రమౌళి తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం కోదడలోని మధిర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్సెస్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఆర్.ఉమా మహేశ్వరరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# కులాల సంక్షేమ కొరకు కార్పొరేషన్లు ఏర్పాటు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కులాల సంక్షేమ మం కొరకు కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.రాష్ట్ర బి.సి.కార్పొరేషన్ చైర్మెన్ మామిడి శ్రీకాంత్ డైరెక్టర్ రంఘుముద్రి రమాదేవి కి శుభాకాంక్షలు తెలియజేసిన టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రములో ఉన్నటువంటి అన్ని కులాల సంక్షేమం, అభివృద్ధి తద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అవ్వాలనే దృఢ సంకల్పముతో సుమారుగా 56 కులాల సంక్షేమం కోసం ఆయా కార్పొరేషన్లుకు చైర్మన్లు డైరెక్టర్లను నియమించడం జరిగింది. ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా నేడు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు పదవీ కాలాన్ని మరో రెండు సంవత్సరాలు పొడిగించిన సందర్భముగా రాష్ట్ర బి.సి.కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ డైరెక్టర్.శ్రీమతి.రంగుముద్రి రమాదేవి ని ఆత్మీయము అభినందనలు తెలియజేయడం అయినది.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర టిడ్కో హౌసింగ్ చైర్మన్ గా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మరియు అవసరమైన మేరకు తన సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలియజేయడం జరిగింది.ఆయా కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి ఆజన్మాంతం ఋణపడి అటు పార్టీ కు మరియు ప్రజలకు మంచి జరిగే విధముగా మన్నలను పొందాలని అభిలాషించడం జరిగింది.

# మన జీవితం మనమే బాగు చేసుకొనేలా ఆలోచనలలో మార్పు రావాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మన జీవితం మనమే బాగు చేసుకునే విధంగా మన ఆలోచనా విధానంలో మార్పు రావాలని, అటుపై ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని మార్కెటింగ్, సహకార శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలుతో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, ఎవరి పరిధిలో వారు పని చేసుకుపోవటం కాకుండా సంఘటితంగా ఏర్పడి పని చేసుకోటానికి ఇది చక్కని వేదికగా ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది కనీసం 50 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ముఖ్య కార్యదర్శి కోరారు. అందుకు అవసరమైన అన్ని రకాల సపోర్ట్ అందజేస్తామన్నారు. భూమి, ఋణం లాంటి ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. తీసుకున్న ఋణం తిరిగి చెల్లించాలని, అప్పుడే తిరిగి రుణ%శీ% పొందే అవకాశం ఉంటుందన్నారు. ఒక ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముందుగా అన్ని విషయాలపై అవగాహన కలిగి సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక అందిస్తే బ్యాంకులు రుణాలు ఇవ్వటానికి ముందుకు వస్తాయన్నారు. రిసోర్స్ పెర్సన్లను గుర్తించి వారి ద్వారా అవగాహనా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఔత్సాహికులను ప్రోత్సహించాలని సూచించారు.

జిల్లాలో ప్రస్తుతం తక్కువగా ఎరువులు వినియోగిస్తున్నారని, ఎక్కువ ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారని, భవిష్యత్తులో అదే పద్ధతి కొనసాగించాలని ఆయన సూచించారు. ప్రతి పంటకు శాస్త్రవేత్తల సహకారం తీసుకోవాలన్నారు.

పంటలకు అదనపు వేల్యూ జోడించడం ద్వారా ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చని వివరణాత్మకంగా విశ్లేషించారు. దిగుబడి పెరిగే మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. కొనుగోలు చేసేవారు ఎక్కువగానే ఉన్నా, వారికి ఎక్కడ ఎంత సరుకు దొరుకుతుంది, ఎంత నాణ్యతలో దొరుకుతుంది అనేది తెలియటం లేదని, అందుకు ఎఫ్.పిఓలు, సంఘ ప్రతినిధులు తెలియజేయటం ద్వారా సరుకు సులభంగా అమ్ముకునే వీలు కలుగుతుందని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ మన జిల్లాలో నెలకొల్పడానికి (పిఎంఎఫ్ఎంఇ) (ప్రధాన మంత్రి ఫార్మలైజసన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీం ద్వారా, ఎఫ్.పిఓలు ఎస్జిజలు, రైతులు వ్యక్తిగతంగా లేదా సంఘటితంగా రుణాలు పొందవచ్చున్నారు. వ్యక్తిగతంగా రూ. 10 లక్షలకు మించకుండా 35%, సంఘటితంగా రూ. మూడు కోట్లకు మించకుండా 35% సబ్సిడీ ఉంటుందన్నారు.

జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కాఫీ, మిరియాలు, పసుపు తదితర పంటలను పండించడం జరుగుతుందని తద్వారా రైతులకు ఎంతోమందికి జీవనోపాధి కలుగుతుందని అన్నారు. ఈ ఉత్పత్తులకు స్టోరేజి సౌకర్యం కల్పిస్తే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఎఫ్.పిఓలకు అవగాహన లేమి ఉన్నందున మార్కెటింగ్ సౌకర్యం, వేల్యూ ఎడిషన్, బ్రాండింగ్ తదితర అంశాలపై శిక్షణలు ఇవ్వాల్సిన అవసరం ఉంటుందన్నారు. అదేవిధంగా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ, కాఫీ ఉత్పత్తులను ప్రోత్సహించటం జరుగుతుందని, కాఫీ పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేసామని, ఇటీవల డ్రయింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేసామని, కాఫీ రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎం. సరస్వతి మాట్లాడుతూ కొన్ని పంచాయతీలలో పండ్ల తోటలు ఉన్నందున వాటిపై కూడా చర్చించాలని, వాటి అమ్మకాలకు మార్కెటింగ్, స్టోరేజ్ సదుపాయం కల్పించాలని, సూచించారు. ఆర్గానిక్ విధానంలో చిరు ధాన్యాలు పండిస్తున్న వారిని ప్రోత్సహించాలని కోరారు.

ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా విభిన్న పంటలు పండుతాయని, వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అమాయక గిరిజనులను అన్ని విధాల ఆదుకొని ప్రోత్సహించాలని, 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని కోరారు.

జిల్లా లీడ్ మేనేజర్ రవి తేజ మాట్లాడుతూ, బ్యాంకర్లు రుణాలు మంజూరుకు సుముఖంగా ఉన్నాయని, జిల్లా అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తున్నామని, రుణ సమస్యలుంటే పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ అవగాహనా సదస్సులో ఎగ్రికల్చరల్, హార్టికల్చరల్, బ్యాంకర్స్, కాఫీ బోర్డు, ఇండస్ట్రీస్, స్పైసెస్ బోర్డు అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద మిగిలిన ధాన్యాన్ని కొనుగోలుకు యాప్



**విజయనగరం:** జిల్లాలో రైతుల వద్ద మిగిలిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అందుకోసం ప్రభుత్వం ఒక యాప్ ను రూపొందించినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి పారదర్శకంగా ప్రక్రియ జరగడానికి కొత్త నిబంధనలను రూపొందించడం జరిగిందన్నారు. మధ్యవర్తులను నమ్మి తక్కువ ధరకు అమ్మవద్దని, రెండ రోజుల్లో ధాన్యపు రాశులను ఫోటో తీసి యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. సుమారు లక్ష టన్నుల ధాన్యం కొనుగోలుకు రైతుల వద్ద ఉన్నట్లు ఈ క్రాప్ డేటా ద్వారా అంచనా వేయడం జరిగిందని, ఆ మేరకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. త్వరలో కొనుగోళ్ళు జరుగుతాయని రైతులు సహకరించాలని కోరారు.

శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ లో జిల్లాలో ఇప్పటికే లక్ష్యాలను మించి కొనుగోలు చేశామన్నారు. రవాణా, హమాలి ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించి రైతుల ఖతల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు జరగనున్న చిరుధాన్యాల వర్క్ షాప్ కు ప్రతి మండలం నుండి కనీసం 20 మంది చిరుధాన్యాలు పండించే రైతులను తీసుకురావాలని, వారికీ ఉత్తమ పద్ధతుల పై అవగాహన కలిగించాలని తెలిపారు. రెండు రోజుల వర్క్ షాప్ లో ఎంత మంది రైతులు పాల్గొన్నారో సంఖ్య ను తెలియజేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ సూర్య కుమారి మాట్లాడుతూ సీడ్ విలేజ్ ల ద్వార్తా స్థానికంగా విత్తనాలను అభివృద్ధి చేయాలనీ దీనివలన రైతులకు రవాణా చార్జీలు తగ్గడమే కాకుండా స్థానిక వాతావరణ పరిస్థిత కి తగ్గట్టుగా పంట దిగుబడి ఉంటుందని తెలిపారు. వచ్చే ఖరీఫ్ నాటికీ ఈ విత్తనాలను అందించాలని జె.డి. త్రినాధ స్వామి కి సూచించారు. ఎరువులు అమ్మకం లో నగదు తీసుకోకుండా డిజిటల్ , ఆన్లైన్ ద్వారా నగదు చెల్లించేలా రైతులకు అవగాహన కలిగించాలని దీని వలన ఎటువంటి అవినీతికి తావుండదని తెలిపారు. పి.ఎం. కిసాన్ ఈకేవైసి ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలనీ, లేని యెడల వారికీ కేంద్ర ప్రభుత్వం నుండి అందవలసిన ఆర్ధిక సహాయం నిలిచిపోతుందని అన్నారు.

సమావేశం లో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రధాని మాట్లాడిన షార్ట్ ఫిలిం ను ప్రదర్శించారు. అనంతరం క్యాలెండరు, పోస్టర్, డైరీ లను ఆవిష్కరించారు.

ఈ సమావేశం లో ఏ.ఏ.బి చైర్మన్ వెంకటేశ్వర రావు, ఎం.ఎల్.సి ఇందుకూరి రఘు రాజు, ఐ.సి.సి.బి చైర్మన్ చిన్న రామినాయుడు, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు , రైతులు పాల్గొన్నారు.

**జనవరి-26 నుండి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం**

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు నగరంలో ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధిస్తున్నట్లు జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు పేర్కొన్నారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, నగరంలోని ఫ్లెక్సీ బ్యానర్లు ప్రింటింగ్ వ్యాపారస్తులు, వారి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ బ్యానర్లు నగరంలో నిషేధిస్తున్నామని ఈ నెల జనవరి 26వ తేదీ నుండి బ్యానర్లు ప్రింటింగ్ దుకాణాదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని నగరంలో జి-20 సదస్సు మార్చి నెలలో జరుగుతున్న దృష్ట్యా దేశవిదేశాల నుండి సుమారు 200 మంది ప్రతినిధులు వస్తారని అందుకు నగరాన్ని సుందరంగా ఉంచాల్సిన బాధ్యత మనదేనని, ప్లాస్టిక్ బ్యానర్లు తయారీదార్లు సహకరించాలని, ప్రత్యామ్నాయ మార్గమైన క్లాత్ బ్యానర్లను ఉపయోగించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శంకర రావు, ఫ్లెక్సీ బ్యానర్ల అసోషియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన డి.డి. కొండలరావు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐటిడిఎలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావు శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం ఆపద లోవున్న వారి ప్రాణాలు కాపాడడానికి దోహద పడుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. జమాల బాషా , రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ ఎస్.గంగరాజు, సెక్రటరీ టి.అప్పారావు, లైఫ్ మెంబెర్స్ లోహితాస్ గౌరీశంకర్,సంజీవరాజు, జయమ్మ సీతారామయ్య, మెడికల్ ఆఫీసర్ డా. రూపకళ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

# బలిజిపేట మండలం గృహనిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం ఎంపిడిఓ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో శనివారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి మండల పరిధిలోని గల గ్రామాల వారీగా జరుగుతున్న గృహనిర్మాణాల పురోగతిపై చర్చించడం జరుగుతుంది. మండలంలో ఇంతవరకు మంజూరు చేసిన ఇల్లు 3,006 కాగా వాటిలో ఇప్పటికే 1061 ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోనగా మిగతా ఇల్లు నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి అని వాటి అన్నింటినీ సత్వరం పూర్తి చేసేలా లబ్ధిదారులతో మాటలాడి సమన్వయం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని, అలానే నిర్మాణం జరుగుతున్న మరియు పూర్తి అయిన ఇల్లుకు బిల్లులు కూడా సకాలంలో చెల్లింపు జరిగేలా ఎప్పటికీ అప్పుడు చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క లబ్ధిదారులు కూడా ఇబ్బంది పడకుండా చూడాలి అని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అలానే ఈ సమీక్షలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం అధికారులతో కలిసి గ్రామాల వారీగా చేపట్టిన ఇంటి ఇంటి కుళాయి పనులు ప్రగతిపై సమీక్షించడం జరిగినది. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగు నీటి ఏర్పడి లేకుండా ముందస్తుగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చాలి అని ఎక్కడా కూడా నీటి కొరత లేకుండా చూడాలి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమీక్షలో మండల ఎంపీపీ గుడివాడ నాగమణి, జెడ్పీటీసీ అలజంగి రవి కుమార్, వైస్ ఎంపీపీలు బెవరా హేమలత, వెలిది సాయిరాం, ఎంపిడిఓ భాను మూర్తి, ఏంఅర్ఓ వివిఎస్ఎస్ శర్మ, హౌసింగ్ డిఈ రవి ప్రసాద్ బాబు, అర్ డబల్యుఎస్ డిఈ హనుమంత్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటీసీ సభ్యులు, ఆయా శాఖల ఏఈలు, జేఈలు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మండల స్థాయి లో పరిష్కారం కాని అంశాలను జిల్లా స్థాయికి తేవాలి



**విజయనగరం:** మండల స్థాయి లో జరిగిన సఖి సమావేశం లో పరిష్కరించలేని అంశాలను జిల్లా స్థాయి సమావేశం లో చర్చించాలని, కన్వర్జెన్స్ సమావేశం లో చర్చించి పరిష్కారాన్ని చూడవచ్చని కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా స్థాయి సఖి సమావేశం కలెక్టర్ ఆధ్వర్యం లో జరిగింది. ఈ సమావేశం లో కలెక్టర్ మండల వారీగా జరుగుతున్న సమావేశాల పై సమీక్షించారు. ఎలాంటి సమస్యలు వస్తున్నాయి, ఎలా పరిష్కారం జరుగుతున్నాయి అనే అంశాల పై ఆరా తీసారు. కొత్తగా వివాహం జరిగిన జంటలను గ్రూప్ లు గా చేయడం, వారితో సమావేశాలు నిర్వహించడం ఎలా జరుగుతోందనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశాలకు తప్పనిసరిగా సర్పంచ్ లు హాజరు కావాలని, అపుడు మాత్రమే ఆ గ్రామానికి చెందిన సమస్యలు వారికీ తెలియడమే కాకుండా వాటికి తగు పరిష్కారం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం జిల్లా పంచాయతి అధికారి సర్పంచ్ లందరికీ సర్కులర్ జరీ చేయాలనీ సూచించారు. . ఈవ్ టీజింగ్ , బాల్య వివాహాలు తక్షణమే ఆపాల్సిన అవసరం ఉందని, సర్పంచ్ లు ఇందులో భాగస్వామ్యం అయితేనే సాధ్యమవుతుందని అన్నారు. సఖి సమావేశాలు ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేటు పాఠశాలలతో పాటు హాస్టల్స్ కూడా నిర్వహించాలని తెలిపారు. ప్రతి 4వ శనివారం సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య పాఠశాలలలో 1 గంట సఖీ సమావేశాలకు తప్పనిసరిగా ప్రధానోపాధ్యాయులు కేటాయించాని, అందుకు ఒక సర్కులర్ జారీ చేయాలనీ డి.ఈ.ఓ కు ఆదేశించారు. ఈ సమావేశాల వలన డ్రాప్ ఔట్స్ తగ్గడమే కాకుండా బాలికల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో కొన్ని చోట్ల యువత డ్రగ్స్, మద్యం సేవించి ఆకతాయిలుగా తిరుగుతున్నారని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయం లో పోలీస్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా నెహ్రు యువ కేంద్రం ద్వారా యువతకు తగు కౌన్సిలింగ్, అవగాహన జరపాలని కో ఆర్డినేటర్ విక్రం కు సూచించారు. . బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా తప్పక ఆపాల్సిందేనని అన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారాన్ని స్వయంగా బాలికలే ముందుకు వచ్చి ఇచ్చేలా చైతన్యం కలిగించాలన్నారు. గృహాలలో ఉన్నత చదువు చదివి ఖాళీ గా ఉన్న మహిళలను గుర్తించి వారికీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా స్వయం ఉపాధి , ఉద్యోగ అవకాశాల కు తగు శిక్షణలు ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా జీవన భ్రుతికి అవసరమగు శిక్షణలు అందిస్తే వారి ఆర్థిక స్తోమతను పెంచవచ్చని అన్నారు. అందుకోసం స్కిల్ డెవలప్మెంట్ అధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కలసి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.

ఈ సమావేశం లో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, డి.ఎం.హెచ్.ఓ డా. రమణ కుమారి, డి.ఆర్.డి.ఎ , మెప్మా పి.డి లు కళ్యాణ చక్రవర్తి, సుధాకర రావు, జిల్లా పంచాయతి అధికారి నిర్మల దేవి, సిపి.ఓ బాలాజీ, మండల ప్రత్యేకాదికారులు పాల్గొన్నారు.

# కులగణనకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్



దేశవ్యాప్తంగా జనాభా లెక్కల ప్రక్రియ ఈసారి ఆలస్యమవుతోంది. రెండేళ్ల క్రితం జరగాల్సిన ఈ ప్రక్రియ ఇప్పటికీ జరగడం లేదు. ఈ నేపథ్యంలోనే కుల గణన డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. జనాభా లెక్కల్ని కులాల వారీగా గణించాలన్న డిమాండ్లు ఏపీతో పాటు పలు రాష్ట్రాల్లో వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో కేంద్రానికి కూడా కులగణనపై పలు విజ్ఞప్తులు చేసిన బీహార్ సర్కార్.. స్పందించకపోవడంతో తానే కుల గణన చేపట్టింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీజేపీ నేతలకు చుక్కెదురైంది.

బీహార్లో కులగణన వివాదం బీహార్లో జేడీయూ-ఆర్జేడీ సంకీర్ణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన ప్రక్రియ వివాదాస్పదమైంది. అంతకు ముందే కేంద్రానికి కులగణన కోసం పలు విజ్ఞప్తులు చేయడమే కాకుండా రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం కూడా చేసి పంపారు. అయినా కేంద్రం పట్టించుకోలేదు.దీనిపై బీజేపీ వ్యతిరేకతే ఇందుకు కారణం. దీంతో నితీశ్ కుమార్ సర్కార్ తానే స్వయంగా కులాల వారీగా జనగణన చేయాలని నిర్ణయించింది. బీహార్ క్యాబినెట్ జూన్ 2022లో సర్వేకు ఆమోదం తెలిపింది. దీని మొదటి దశ జనవరి 7న ప్రారంభమైంది.

మొత్తం ప్రక్రియ మే 21నాటికి ముగిసే అవకాశం ఉంది. 12 కోట్ల మందికి పైగా ప్రజలను లెక్కించి, 2.5 కోట్లకు పైగా కుటుంబాలను ఇందులో సర్వే చేస్తారు. కేంద్రం చేపట్టే జనాభా లెక్కలతో సంబంధం లేకుండా ఈ ప్రక్రియ మొదలుపెట్టింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

బీహార్లో కులాల సర్వే నిర్వహించాలన్న బీహార్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లను సంబంధిత హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతిస్తూ పిటిషన్లలో ఎటువంటి మెరిట్ లేదని సుప్రీంకోర్టు వాటిని కొట్టివేసింది. అయితే, పాట్నా హైకోర్టు ఇప్పటికే పిటిషనర్ వాదనను విని, అది 'సర్వే' కాదు జనాభా లెక్క అని పేర్కొంటూ దానిని తిరస్కరించింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా దీనిపై పిటిషన్లను తిరస్కరించడంతో నితీశ్ సర్కార్ కు ఇది భారీ విజయంగా మారింది.

ఇక దేశవ్యాప్తంగా కులగణన? ఇప్పటికే ఏపీ సహా పలు రాష్ట్రాల్లో బీసీ కుల గణన డిమాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీహార్లో నితీశ్ సర్కార్ చేపట్టిన కుల గణనకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడంతో ఇక మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా బీజేపీయేతర ప్రభుత్వాలు ఈ ప్రక్రియకు తెరలేపే అవకాశముంది.

ఇలా బీజేపీయేతర రాష్ట్రాల్లో కుల గణన ప్రారంభమైతే ఆ ప్రభావం కచ్చితంగా కేంద్రంపైనా పడటం ఖాయం. 2024 ఎన్నికల నాటికి దేశ వ్యాప్తంగా కుల గణన డిమాండ్లు పెరిగితే అది కేంద్రంలో ఎన్డీయే సర్కార్ విజయావకాశాలపై ప్రభావం పడటం ఖాయమనే అంచనాలున్నాయి. అందుకే బీజేపీ, కేంద్రం కులగణనను వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో విజిలెన్స్ తనిఖీలు



**విజయనగరం:** రాష్ట్ర వ్యాప్తంగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లపై విజిలెన్స్ శాఖ జరిపిన తనిఖిలలో భాగంగా శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి ఏ సురేష్ బాబు ఆదేశాల మేరకు గురువారం విజయనగరం జిల్లాలో దత్తిరాజేరు చీపురుపల్లిలో గల పలు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను విజిలెన్స్ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులుతో పాటు తనిఖీ చేయడమైనది. నిబంధనలు పాటించని కారణంగా సంభందిత యాజమాన్యంపై చర్యలకు సిఫార్సు చేయనున్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ డిఈ సత్యన్నారాయణ, ఇనస్పెక్టర్, అప్పలనాయుడు, ఏజి సురేష్, ఏఈ గణేష్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కావ్య రెడ్డి పాల్గొన్నారు.

# కాసుల కక్కుర్తితో లక్షలు కొట్టేసి వీధి కుక్కల్ని చంపేశారు



మీకు తెలుసా? మనకు ఎలా అయితే హక్కులు ఉంటాయో.. వీధుల్లో తిరిగే వీధి కుక్కలకు హక్కులు ఉంటాయి. వీటి విషయంలో చట్టం ఎంత కఠినంగా ఉంటుందో తెలిస్తే ఆశ్చర్యపోతాం. ఒక ప్రాంతంలో నివసించే వీధి కుక్కల్ని.. వేరే ప్రాంతానికి తరలించేందుకు సైతం చట్టాలు ఒప్పుకోవు. ఒకవేళ అలా చేయాలంటే బోలెడంత కసరత్తు ఉంటుంది. ఎవరైనా చట్టాన్ని పట్టించుకోకుండా వీధి కుక్కల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే జైలుకు వెళ్లే పరిస్థితి ఉందని చట్టాలు స్పష్టం చేస్తున్నాయి.

అయితే.. తాజాగా వనపర్తి జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఒక ఉదంతం గురించి తెలిస్తే మాత్రం నోటి వెంట మాట రాదు కదా? మరి.. ఇంత అమానుషంగా వ్యవహరిస్తారా? అన్నది ప్రశ్నగా మారుతుంది. ఇంతకూ జరిగిదేమంటే.. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద ఎక్కువ ఉందని.. వీటి కారణంగా మనుషులు.. ముఖ్యంగా చిన్నారులకు అవి ప్రమాదకరంగా మారాయన్న వాదన పెరిగింది.

దీనికి పరిష్కారంగా కుక్కల్ని మున్సిపాలిటీ నుంచి తరలించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండునెలల క్రితం కౌన్సిల్లో తీర్మానం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 138 కుక్కల్ని పట్టి బంధించి.. వాటిని ఇతర ప్రాంతాలకు తరలించినట్లుగా పేర్కొంటూ ఒక్కోకుక్కను పట్టుకోవటానికి రూ.400 ఖర్చు చేయాలని నిర్ణయించారు.

అయితే.. తాజాగా బయటకు వచ్చిన సమాచారం ప్రకారం ఒక్కో కుక్కను పట్టుకోవటానికి రూ.500 ఖర్చు చేయటం ఒక ఎత్తు అయితే.. అలా పట్టుకున్న వీధి కుక్కలకు విషపు ఇంజెక్షన్లు ఇచ్చి ప్రాణాలు తీశారన్న సమాచారం కలకలాన్ని రేపుతోంది. కుక్కల్ని పట్టుకొని వేరే ప్రాంతాల్లో విడిచిపెట్టేందుకుఖర్చు చేసినట్లుగా చెబుతున్న రూ.16.5లక్షల పంచాయితీ ఒకటైతే.. బంధించిన తర్వాత వేరే ప్రాంతానికి తరలించకుండా వాటిని చంపేశారన్న ప్రచారం ఇప్పుడు షాకింగ్ గా మారింది.

ఇలా చంపేసిన శునకాల్ని డంపింగ్ యార్డులో పడేశారన్న వాదన వివాదాస్పదంగా మారింది. ఈ అంశంపై అధికార.. విపక్షాల మీద ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. కాసుల కక్కుర్తి ఉండొచ్చు.కానీ.. మూగజీవాల్ని భారీగా చంపేసి సొమ్ము చేసుకోవటం ఏమిటి ఛండాలంగా? ఇదిలా ఉంటే వీధి కుక్కల్ని దగ్గర్లోని అడవుల్లో వదిలి పెట్టాలని చెప్పామని.. అయితే చంపారన్న అంశంపై విచారణ చేయిస్తామని చెబుతున్నారు.

# ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాలూరు మండల పరిషత్ కార్యలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు లతో జగనన్న కాలనీ లే అవుట్ లలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా సాలూరు అర్బన్, రూరల్ జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుతం ఏ ఏ దశలో ఉన్నవి, లక్ష్యం ఎంత మేరకు చేరుకున్నది సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా పనిచేసి అయా గృహ నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఎస్ హెచ్ జి రుణాలు శత శాతం మంజూరు చేయాలని, సకాలంలో రుణాలు అందించడం ద్వారా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయవచ్చని మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లను సూచించారు.ఇళ్ల నిర్మాణాల లక్ష్యం సాధనలో ప్రగతి స్పష్టంగా కనిపించాలని, లేని పక్షంలో బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందుగా గృహ సామాగ్రి అందజేసి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ సకాలంలో అందిస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.రూరల్ గృహ నిర్మాణాల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై సరియైన రీతిలో అవగాహన కల్పించి చైతన్యం తీసుకువస్తే అటువంటివారికి మెలుచేకూర్చడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశం లో గృహ నిర్మాణ శాఖ డి ఈ జి.సోమేశ్వర రావు, మున్సిపల్ కమీషనర్ హెచ్. శంకర రావు, తశీల్దార్ కె.భాను ప్రసాద్, ఎంపీడీఓ జి.పార్వతీ, గృహ నిర్మాణ శాఖ అర్బన్, రూరల్ ఏ ఈ లు టి.శ్రీనివాస రావు, కె.సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఏ ఈ సింహాచలం, వై యస్ అర్ క్రాంతి పథం ఏ పి ఎమ్ జి.సింహాచలం, తదితరులు, పాల్గొన్నారు.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఆహ్వానము







ఆద్యాది శ్రీ మహాలక్ష్మి దేవాలయము

ఆనందవనం, భీమునిపట్నం

మహాకుంభాభిషేకము

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి ఉత్తర ప్రోష్టపదా నక్షత్ర మీన లగ్న శుభ నవాంశము నందు అనగా తేది 26.01.2023 ఉ. గం. 9.50 ని.ల నుండి 10.18 ని.ల వరకు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి దివ్యకరకమలములచే సర్వజగత్సాక్షి శ్రీ మహాగణపతికి మరియు ఆద్యాది శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి

మహాకుంభాభిషేక మహోత్సవము

జరిపించుటకు కంచికామకోటి పీఠాధిపతులచే సుముహూర్తము నిర్ధారింపబడి అనుగ్రహించబడినది. ఆనంతరము స్వామి వారి అనుగ్రహ భాషణము కలదు. కావున తామెల్లరూ పై కార్యక్రమమునకు విచ్చేసి, దర్శించి, పరివార దేవతాయుక్తమైన ఆద్యాది శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

కార్యనిర్వాహక వర్గము

మహాలక్ష్మి టెంపుల్ అండ్ చారిటబుల్ ట్రస్టు

ఆనందవనం, భీమునిపట్నం

# పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణలో సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా కొమ్మినేని శ్రీనివాసరావు కోరంగి వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. చెక్క వంతెనపై నడుస్తూ మడ అడవులను పరిశీలించారు. టూరిస్ట్ స్పాట్ ఫెర్రీ పాయింట్ నుంచి బోటులో ప్రయాణించి, ప్రకృతి ప్రసాదించిన అటవీ సంపదను తిలకించారు. మడ అడవుల్లోని వృక్ష, జంతు సంపద, జీవ వైవిధ్యం గురించి జిల్లా అటవీశాఖ అధికారి ఇందుకూరి కాశీవిశ్వనాథరాజు.. ప్రెస్ అకాడమీ ఛైర్మన్కు వివరించారు. అనంతరం కోరింగ ఫారెస్ట్ కాంప్లెక్స్ సమావేశ మందిరానికి చేరుకొని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి 235 చ.కి.మీ. విస్తీర్ణంలో, 56,200 ఎకరాల్లో విస్తరించి ఉన్న కోరంగి మడ అడవులపై ఏర్పాటుచేసిన ప్రదర్శనను తిలకించారు. అనంతరం అక్కడి సమావేశ మందిరంలో ప్రెస్ అకాడమీ, జిల్లా అటవీశాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మడ అడవుల సంరక్షణ-సామాజిక బాధ్యత-మీడియా పాత్ర, జర్నలిజం మౌలిక సూత్రాలు-విలువలు-అంశాలపై చర్చా కార్యక్రమానికి కొమ్మినేని శ్రీనివాసరావు.. ప్రెస్ అకాడమీ కార్యదర్శి ఎం.బాలగంగాధర్ తిలక్, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్, డీఎఫ్వో ఐకేవీ రాజు, పర్యావరణవేత్త పేరిచర్ల రాజగోపాలరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ, పరిసర ప్రాంతాలను ప్రకృతి విపత్తుల నుంచి మడ అడవులు, హోప్ ఐలాండ్ రక్షిస్తున్నాయని.. ఈ ప్రాంతాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ఈ మడ అడువులకు మరింత గుర్తింపు రావాల్సి ఉందని.. ఇందుకు సరైన కార్యాచరణ అవసరమని, ఇందులో ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు భాగస్వామ్యం కల్పించేందుకు, పాత్రికేయులను ఆ దిశగా నడిపించే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పర్యాటక, అటవీ, విద్య తదితర శాఖలు సమష్టిగా విద్యార్థులు, యువతకు మడ అడవుల ప్రాశస్త్యంపై అవగాహన పెంపొందించాలని సూచించారు. 1977, నవంబర్లో వచ్చిన దివిసీమ ఉప్పెన ఎంతో విషాదాన్ని మిగిల్చిందని.. ఇక్కడి మడ అడవులు ఎన్నో తుపాన్ల నుంచి కాకినాడ, పరిసర ప్రాంతాలను రక్షణగా నిలుస్తున్నాయన్నారు. జర్నలిజం పవిత్రమైన, కీలకమైన వృత్తి అని విలువలతో కూడిన, నిర్మాణాత్మకమైన పాత్రను జర్నలిస్టులు పోషించాలన్నారు. సత్యం, మానవత, విశ్వసనీయత, బాధ్యత, జవాబుదారీతనం..ఈ అయిదు అంశాలు పాత్రికేయులకు ముఖ్యమని కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

మడ అడవుల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ప్రయత్నం: ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్:

ప్రకృతి ప్రసాదించిన, పశ్చిమబెంగాల్లోని సుందర్బన్ మడ అరణ్య ప్రాంతం తర్వాత అత్యంత ప్రాధాన్యమున్న కోరంగి మడ అడవులను ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ప్రయత్నంలో భాగంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తెలిపారు. మడ అడవులు ఈ ప్రాంతంలో ఉండటం అదృష్టమని, ఈ అడవులకు ఎలాంటి హానీ జరక్కుండా పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మత్స్యకార గ్రామాల్లో మడ అడవుల గొప్పదనంపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మరింత ముమ్మరంగా ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన మడ అడవులను కాపాడుకుంటూ మన భవిష్యత్ తరాలకు ఈ సంపదను అందించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందన్నారు. ఈ ప్రయత్నంలో ప్రజాప్రతినిధులతో పాటు మీడియా రెట్టింపు బాధ్యతతో కృషిచేయాలని సతీష్ కుమార్ కోరారు.

మడ అడవులపై శాస్త్రీయ అధ్యయనం జరగాలి: ఎమ్మెల్యే కురసాల కన్నబాబు:- మడ అడవులపై సమగ్రంగా శాస్త్రీయ అధ్యయనం జరగాలని.. తద్వారా అడవుల సంరక్షణకు మరింత ప్రణాళికాయుత చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఆసియాలోనే ప్రసిద్ధిపొందిన మడ అడవుల్లో కోరంగి మడ అడవులు ఒకటని.. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఇక్కడి జీవ జాతులు అంతరించిపోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గతంలో తాను జర్నలిస్టుగా పిచ్చుకలు అంతరించిపోతున్న తీరుపై కథనాన్ని రాస్తే అది ఓ మంచి, పెద్ద చర్చకు దారితీసిందని.. జర్నలిస్టులు సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుకావాలని కోరారు. నేను ఓ జర్నలిస్టును అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నానన్నారు.

కోరంగి పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది: యానాం ఎమ్మెల్యే శ్రీనివాస అశోక్

గత 15 ఏళ్లుగా కోరంగి ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతోందని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. ఇక్కడికి వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు వస్తున్నారన్నారు. ఇంతగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణమని పేర్కొన్నారు. యానాం భౌగోళికంగా కేంద్రపాలిత ప్రాంతంలో భాగమైనప్పటికీ ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతోనే మమేకమై నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ ప్రాంతాన్ని సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోరంగి అటవీ ప్రాంత పరిరక్షణలో భాగంగా ప్రజలు, మత్స్యకారులకు అవగాహన కల్పించడంలో మీడియా భాగస్వామ్యం కావాలని అశోక్ కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, టి.సత్యనారాయణ, తాళ్లరేవు ఎంపీపీ రాయుడు సునీత గంగాధర్, తహసీల్దార్ ఎస్.పోతురాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులు తదితరులు హాజరయ్యారు.

# చాగంటి కోటేశ్వరరావుకు టీటీడీలో కీలక పదవి



**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ధార్మిక వ్యవహారాలను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా సలహాదారుని నియమించింది. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఈ మేరకు ఈ నిర్ణయాన్ని తీసుకుంది. టీటీడీకి సంబంధించినంత వరకు ఇది అత్యుత్తమ పదవి. ధార్మిక కార్యక్రమాల సలహాదారుగా ప్రఖ్యాత ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావును నియమించింది. టీటీడీ ధార్మిక కార్యక్రమాల సలహాదారుగా నియమించడం ఇదే తొలిసారి.

ప్రవచనకర్తగా.. బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు తెలియని వారుండరు. ఆయన పేరు వినని వారుండరు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రవచనకర్తగా సుపరిచితులు ఆయన. ప్రవచనకర్తగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం చాలాకాలంగా కృషి చేస్తున్నారు. నిజానికి- ఆయన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. ఫుడ్ కార్పొరేషన్ లో పని చేస్తున్నారు. కాకినాడ.. ఆయన స్వస్థలం.

అష్టాదశ పురాణాలు.. అష్టాదశ పురాణాలను అధ్యయనం చేశారు. తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ప్రవచనాలు చెబుతుంటారు. ఆదిశంకరాచార్య వైభవం, శ్రీకాళహస్తీశ్వర వైభవం, శ్రీకాళహస్తీశ్వర శతకం, శ్రీవేంకటాచల వైభవం, సుందరకాండ..వంటి 163 అంశాల మీద ప్రవచనాలను అలవోకగా వివరించగల శక్తి సామర్థ్యాలు చాగంటి కోటేశ్వరరావు సొంతం. తన పరిధి మేరకు ఆయన హైందవ ధర్మాన్ని వ్యాప్తి చేస్తోన్నారు.

ధార్మిక కార్యకలాపాల విస్తృతం.. దీన్ని దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఈ నిర్ణయం తీసుకుంది. తిరుమల ధార్మిక కార్యక్రమాల సలహాదారుగా నియమించింది. ఈ మేరకు ధర్మ ప్రచార పరిషత్ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. త్వరలోనే ఆయన బాధ్యతలను స్వీకరిస్తారని టీటీడీ అధికారులు చెబుతున్నారు.

ఈ సమావేశంలో ధార్మిక పరిషత్ పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. శ్రీవారిని దర్శించడానికి తిరుమలకు వచ్చే భక్తుల యాత్రానుభవాలను శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్ లో ప్రసారం చేయాలని నిర్ణయించింది. అన్ని దేశాల్లోనూ ఎస్వీబీసీ ప్రసారాలు అందుబాటులో ఉండేలా చూడటం, అందులో ప్రసారమౌతోన్న అదివో అల్లదివో వంటి కార్యక్రమాలను మరిన్ని రూపొందించాలని ధార్మిక పరిషత్ నిర్ణయం తీసుకుంది. తెలుగు, కన్నడం, హిందీ ఛానళ్లలో కూడా వాటిని టెలికాస్ట్ చేయాలని తీర్మానించింది.

గ్రామీణస్థాయిలో హైందవ ధర్మాన్ని ప్రచారం చేయడంలో భాగంగా గ్రామీణ స్థాయిలో యువతను భాగస్వామ్యం చేయాలని, ఇందులో భాగంగా- పండగల సమయంలో భజన, కోలాటాలను నిర్వహించడం- వాటికి అవసరమైన సామాగ్రిని ఉచితంగా అందించాలని నిర్ణయించింది. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తోన్న శ్రీవేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి కార్యకలాపాలను ఎస్వీబీసీలో ప్రసారం చేయాలని తీర్మానించింది.

# బంగారు 'భారతం'.. గణంకాలు ఏం చెబుతున్నాయి?

ఆర్థిక విషయాల్లో భారతీయులకు ముందుచూపు ఎక్కువ అనే విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో అందరి కంటే ముందుంటారు. కరోనా తర్వాత ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం పరిస్థితులు నెలకొన్న భారత్ లో మాత్రం మిగతా దేశాలతో పోలిస్తే మెరుగ్గానే ఉంది. భారతీయ మహిళలకు ఉన్న అభిరుచి కారణంగా మన ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా ఉందని గణంకాలను పరిశీలిస్తే అర్థమవుతుంది.

ప్రపంచ దేశాలన్నీ నగదు.. డాలర్.. క్రిప్టో కరెన్సీ.. షేర్స్.. స్టాక్స్ రూపంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. భారతీయులు మాత్రం వీటన్నింటితోపాటు బంగారం కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు. తద్వారా భారత్ లో బంగారం నిల్వలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. డాలర్ పెరుగుదల.. తగ్గుదలతో పోలిస్తే బంగారం ధరలు మెరుగ్గా ఉంటున్నాయి.

దీంతో డాలర్ ధరలు క్షీణించినప్పటికీ బంగారం విలువ పెరుగుతుండటంతో భారత్ ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. భారతీయుల మహిళలు బంగారం కొనుగోలును ఒక అభిరుచిగా



మలుచుకుంటున్నారు.

మధ్యతరగతి ప్రజలు తమ డబ్బును ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడానికే ఇష్టపడుతున్నారు. అవసరమైనపుడు అదే బంగారాన్ని నగదు రూపంలో మార్చుకుంటున్నారు.

2021లో భారతీయులు ఏకంగా 611 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా నివేదికలో పేర్కొంది. ఈ జాబితాలో చైనా 673 టన్నుల బంగారం కొనుగోలుతో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రెండో స్థానంలో 611 టన్నుల బంగారం కొనుగోలుతో భారత్ రెండో స్థానంలో నిలిచిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది.

భారతదేశంలోని మధ్యతరగతి ప్రజలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని బంగారం కొనుగోలు చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని తెలిపింది. దేశవ్యాప్తంగా బంగారం విక్రయాలకు మధ్యతరగతి సమాజం గణనీయమైన చేయూతను ఇస్తున్నట్లు పేర్కొంది. యువతరంతో పోలిస్తే బంగారం కొనుగోలులో వృద్ధులే ఎక్కువగా ఉన్నారని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన నివేదికలో తెలిపింది.

బంగారంపై పెట్టుబడి పెట్టేందుకు యువతరానికి మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అయితే ఈ దిశ యువత ఇంకా దృష్టి సారించడం లేదని వెల్లడించింది. భారత్ లో బంగారం అమ్మకాలు ఆర్నమెంట్ రూపంలో 80 నుంచి 85 శాతం వరకు జరుగుతున్నాయని తెలిపింది. 22 క్యారెట్ల బంగారం మార్కెట్ లీడర్ ఉందని.. 18 క్యారెట్ల బంగారం అమ్మకాలు ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్నాయని తన నివేదికలో పేర్కొంది.

# ఆయన సీఎం అయ్యేది లేదు.. ఈయన హోం మంత్రి అయ్యేదీ లేదు!



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడిలా అయ్యన్న పాత్రుడికి కూడా మతిభ్రమించిందని వైసీపీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ వ్యాఖ్యానించారు. అటు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేది లేదు.. ఇటు అయ్యన్నకు హోంమంత్రి పదవి వచ్చేది లేదంటూ ఎద్దేవా చేశారు. చంద్రబాబు తాను ముఖ్యమంత్రి అవుతానంటూ కలలు కంటున్నారని, అయ్యన్న హోం మంత్రి అవుతారని కలలు కంటున్నారని, అవి సాకారం కావని, మరోసారి వైసీపీ అధికారంలోకి

ఎన్నికలు జరిగినట్లు.. వెంటనే తాను హోం మంత్రి అయినట్లు అయ్యన్నపాత్రుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడే మాటలకు ప్రజలు అసహ్యించుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలని అన్నారు. అయ్యన్న కలల ప్రపంచం నుంచి వాస్తవ ప్రపంచంలోకి రావాలని, నాలుగు రోజుల తర్వాత ఏ పోలీసుల బట్టలైతే ఊడదీస్తామన్నారో.. వారే అయ్యన్నపాత్రుడి బట్టలు ఊడదీస్తారని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ నేతల తీరుతోనే గుంటూరులో అమాయకులు బలయ్యారని, వీరికి ప్రజా సంక్షేమం పట్టదని విమర్శించారు. అయ్యన్న నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

జన్మభూమి కమిటీల పేరుతో గత ప్రభుత్వం దోచుకుందని, అప్పటి ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని, మూడున్నర సంవత్సరాల్లో ప్రజల కోసం ఎప్పుడైనా టీడీపీ నాయకులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా సీఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారని, మేనిఫెస్టోలో ఇచ్చినవాటిలో 98 శాతం అమలు చేశారన్నారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని, ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం మరేదీ లేదని, ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నేతలు కళ్లుతెరవాలన్నారు.

# వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు వర్ధంతి (జనవరి 22)

తెలుగులో ని వాడుక భాషా ఉద్యమ పితామహుడు గా పేరుగాంచిన గిడుగు వెంకట రామమూర్తి జన్మించిన ఆగస్ట్ 29 వ తేదీన తెలుగు మాతృభాష దినోత్సవం గా జరుపుకుంటున్నాము. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడుగా నిలిచిన గిడుగు శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం నకు ఇరవై మైళ్ల దూరంలోని ముఖ లింగ క్షేత్రం సమీపంలోని పర్వతాల పేటలో 1863 ఆగస్ట్ 29 న జన్మించారు.తండ్రి వీరరాజు, తల్లి వెంకమ్మ. రామ మూర్తి కి అక్షరాభ్యాసం అయ్యాక గున్నయ్య అనే పంతులు ఇంటికి వచ్చి సంస్కృతం, తెలుగు, గణితం నేర్చుకున్నారు. సూక్ష్మగ్రహి, అసాధారణ ధారణ ఉన్న రామ మూర్తి శబ్ద మంజరి ని ఎనిమిది సంవత్సరాల వయస్సు లోనే నేర్చుకున్నారు. ఈయన చిన్నతనంలోనే తండ్రి చనిపోయారు. మహారాజ కళాశాలలో గురజాడ వారు వీరికి సహాధ్యాయి. 1879 లో గిడుగు,గురజాడ ఇద్దరు ఒకేసారి మెట్రిక్ పాసైనారు.గురజాడ ఉన్నత విద్య కొనసాగించగా, గిడుగు చదువు మానేసి కలెక్టర్ ఆఫీస్ లో గుమస్తా గా చేరారు. 1879 లో గిడుగు కి వివాహం జరిగింది. 1880 లో పర్లాకిమిడి రాజావారి పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరారు. ఉద్యోగం చేస్తూనే పై చదువులు చదివారు. రామ మూర్తి కి పర్లాకిమిడి గ్రామం చుట్టుపక్కల నివసించే సవర జాతి ప్రజలతో పరిచయం ఏర్పడింది. సవర జాతి



వారికోసం పాఠశాలలు పెట్టించాలని ప్రయత్నించారు. సవర భాషకు ఒక లిపిని ఏర్పాటుచేసి సవర భాషా రచనలు సేకరించారు. ముప్పై ఐదేళ్ల కృషితో 1931 లో ఇంగ్లీష్ లో సవర భాషా వ్యాకరణం రచించిన వీరు 1936 నాటికి సవర భాషా నిఘంటువు, సవర భాష వ్యాకరణ నిర్మాణంలో వీరి కృషి ఎన్నదగినది. వాడుక భాషా ఉద్యమాన్ని నడిపి గిడుగు పిడుగు అనిపించుకున్నారు. వాడుక భాషను వ్యతిరేకించిన పండితుల రచనలలోని వ్యాకరణ విరుద్ధ ప్రయోగాలను ఎత్తి చూపుతూ 'ఆంధ్ర పండిత భీషక్కుల భాషా భేషజం' అనే గ్రంధం వ్రాసారు. పాఠ్యపుస్తకాలలో వాడుక భాషను ప్రవేశపెట్టడంలోనూ , సాహిత్య రంగంలో వ్యావహారిక భాషా విస్తృతంగా వ్యాప్తి చెందడంలోనూ వీరు విశేష కృషి చేశారు. రామమూర్తి పంతుల సంపాదకత్వంలో వెలువడిన 'తెలుగు' పత్రిక పూర్తిగా వ్యవహారిక భాషలో నడిచింది. రాజమండ్రి నుండి వెలువడిన శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 'ప్రబుద్ధాంధ్రా' పత్రిక రామమూర్తి పంతులు వ్యవహారిక భాషావాదానికి ఎంతగానో సహాయపడింది. అలాగే గుంటూరు నుంచి వెలువడిన 'ప్రతిభ' అనే త్రైమాస పత్రిక ,తెల్లప్రోలు నుండి వెలువడిన 'వీణ' పత్రిక వ్యవహారిక భాషలో నడిచి గిడుగు ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్ళాయి.అలాగే కొందరు నూతన రచయితలు సాహితీ సమితిగా ఏర్పడి 'సాహితీ' అనే పత్రికను వ్యవహారిక భాషలో ప్రారంభించారు. రామమూర్తి వ్యవహారిక భాషా ఉద్యమంలో నిజాన్ని గ్రహించిన 'ఆంధ్ర పత్రిక' దిన పత్రికలో కూడా వార్తలు క్రమంగా వ్యవహారిక భాషలో రావడం మొదలైంది.1933 లో నాటి ప్రభుత్వం కైజర్ ఇ-హిందు బంగారు పతకాన్ని , 1913 లో నాటి మద్రాసు ప్రభుత్వం ' రావు సాహెబ్ 'బిరుదును బహుకరించింది.1938 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదాన్నిచ్చింది.తెలుగు ప్రాంతమైన పర్లాకిమిడి ని ఒరిస్సా లో చేర్చడంతో మనస్తాపంతో అక్కడ ఉండలేక 1936 లో ఆయన రాజమండ్రి చేరుకుని జీవితాంతం అక్కడే ఉండిపోయారు. గిడుగు ఉద్యమం వలన ఏ కొద్దీ మందికో పరిమితమైన చదువు అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి ,సృజనాత్మకత శక్తి ఉన్న ప్రతి ఒక్కళ్లకు వీలైంది. తెలుగునాట వాడుక భాషా వ్యాప్తికి కృషి చేసిన గిడుగు జనవరి 22, 1949 న వీరు మరణించారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# జిల్లా గ్రంథాలయం అభివృద్ధికి కృషి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టరు కృతికా శుక్లా కాకినాడ పట్టణం మెయిన్ రోడ్డులో ఉన్న జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. గ్రంథాలయానికి నిత్యం వచ్చే పాఠకులకు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, దినపత్రికలు, పుస్తకాల వివరాలు, పుస్తకాల కొనుగోలు ప్రక్రియ విధి విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దినపత్రికలు, పుస్తకం విభాగం, పోటీ పరీక్షలు తదితర విభాగాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షల విభాగంలో పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టరు మాట్లాడి పోటీ పరీక్షల వివరాలు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సిబ్బందిని కలెక్టరు ఆదేశించారు. గ్రంథాలయ భవనం పైఅంతస్తుపై అదనపు నిర్మాణాలకు అంచనాలు సిద్ధం చేయడంతో పాటు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్పష్టం చేశారు. పర్యటనలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి.ప్రసాద్, ఉప గ్రంథాలయాధికారి ఆర్.వి.రాము, దూలం వెంకన్నబాబు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాకినాడ నాగమల్లితోట ఆర్టీవో కార్యాలయం దగ్గరలో ఉన్న రెవెన్యూ అతిథి గృహం ఆధునికీకరణ పనులకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. రహదారులు, భవనాల శాఖ ఇంజనీర్లతో కలిసి రెవెన్యూ అతిథి గృహాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ భవనంలోని సదుపాయాలను పరిశీలించి, మార్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధునికీకరణ పనులకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట రహదారులు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.హరిప్రసాద్ బాబు, కాకినాడ ఈఈ రమేష్ కుమార్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# బ్రౌన్ రైస్ ఇలా తింటే రుచితో పాటు బరువు తగ్గుతారట



బ్రౌన్ రైస్ తినాలంటే చాలా మందికి అంతగా ఇష్టం ఉండదు. ఇవి కాస్త లావుగా ఉంటాయని ఆసక్తి చూపరు. కానీ, వీటిని కొన్ని విధాలుగా వండితే అవి తినడానికి రుచిగా ఉండి వాటిలోని పోషకాలు మనకి అందుతాయి. వీటిని రెగ్యులర్గా ఒకేలా తినడం కష్టం. అంతగా ఇష్టపడరు. అందుకే వీటిని వండే విధానంలో కొన్ని కిటుకులు పాటించాలి. వాటిని ఎన్ని విధాలుగా వండాలి. ఏమేం చేయొచ్చు.

**బ్రౌన్‌రైస్‌లో పోషకాలు..** బ్రౌన్రైస్లో ఎక్కువగా ఖనిజాలు, విటమిన్స్ ఉంటాయి. వైట్రైస్గా ఇవి తయారయ్యే సరికి ఇవన్నీ పోతాయి. తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న బ్రౌన్రైస్ తినడం వల్ల రక్తంలో చక్కెర పెరగదు. ఇది డయాబెటిస్ వారికి చాలా మంచిది. బ్రౌన్రైస్లోని పోషకాలు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది మిమ్మల్ని జబ్బులు, స్ట్రోక్ నుంచి కాపాడతాయి.

**బరువు తగ్గించే బ్రౌన్‌రైస్..** బ్రౌన్రైస్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. బరువుని తగ్గించేందుకు బ్రౌన్రైస్ చాలా మంచిది. చాలా మంది వీటిని తింటుంటారు. పెరిగిన అవగాహన వల్ల వీటిని ఎక్కువగా వాడుతున్నారు. అయితే ఎప్పుడు వాటిని అన్నంలానే వండి తినకుండా కాస్త టేస్టీగా ఎలా చేసుకోవచ్చో ఇప్పుడు చూద్దాం.

**బ్రౌన్ రైస్ పులావ్..**

**కావాల్సిన పదార్థాలు..** 1 కప్పు బ్రౌన్రైస్, 2 టేబుల్ స్పూన్ నెయ్యి, అర టీ స్పూన్ జీలకర్ర, రెండున్నర కప్పుల నీరు, ఉప్పు తగినంత, 2 మీడియం తరిగిన ఉల్లిపాయ, అర టీ స్పూన్ ముక్కలు చేసిన వెల్లుల్లి, 5 తరిగిన బీన్స్, పావు కప్పు బఠానీలు, 2 మీడియం బంగాళాదుంపల్ని ముక్కలుగా చేయాలి, 2 లవంగాలు, 2 దాల్చిన చెక్క, గరం మసాలా పొడి, 1 మీడియం క్యారెట్, 1 కొత్తిమీర ఆకులు

**తయారీ విధానం..** ముందుగా బ్రౌన్రైస్ని నీటితో కడిగి, నీటిలో గంటసేపు నానబెట్టాలి. ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని స్టౌపై పెట్టండి. నెయ్యి వేసి వేడి చేయండి. తర్వాత జీలకర్ర, లవంగాలు, దాల్చిన చెక్క వేసి వేయించండి. ఉల్లిపాయలు వేసి బాగా వేయించండి. పచ్చి బఠానీలు, బంగాళాదుంపలు వేసి ఫ్రై చేయాలి. ఫ్రై అయ్యాక బియ్యం వేసి వేయించాలి. తర్వాత నీరు పోసి గరం మసాలా, పెప్పర్ పౌడర్ వేసి కలపాలి. బ్రౌన్రైస్ ఉడికే వరకూ ఉంచండి. కుక్కర్ అయితే 4 విజిల్స్ వచ్చే వరకూ ఉంచి 10 నిమిషాల ప్రెజర్కి వదలండి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేయండి.

**వెజ్ బిర్యానీ..**

**కావాల్సిన పదార్థాలు..**

2 కప్పుల బ్రౌన్రైస్, 1కప్పు పెరుగు, 1 టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 1 టేబుల్ స్పూన్ కారం, 1 టీ స్పూన్ ధనియాల పొడి, 1 స్పూన్ గరం మసాలా, ఉప్పు రుచికి తగినంత, అరకప్పు క్యారెట్ తరుగు, అరకప్పు పచ్చి బఠానీలు, అరకప్పు ఫ్రై చేసిన ఉల్లిపాయలు, కొత్తిమీర తరుగు, 1 టేబుల్ స్పూన్ నెయ్యి.

**తయారీ విధానం..** బ్రౌన్రైస్ని ముందుగా కడిగి 45 నిమిషాల పాటు నానబెట్టండి. కూరగాయలు శుభ్రం చేసి కత్తిరించండి. మిక్సింగ్ గిన్నెలో అని పొడి మసాలాలు, అల్లం వెల్లుల్లి పేస్టో పెరుగు వేసి బాగా కలపాలి. ప్రెజర్ కుక్కర్ తీసుకుని మ్యారినేట్ చేసిన మసాలాలు వేసి, అల్లం పేస్ట్ వేసి ఉడికించండి. తర్వాత కూరగాయల తరుగు, పచ్చి బఠానీలు అన్ని వేసి ఫ్రై చేయండి. ఇప్పుడు, నానబెట్టిన బ్రౌన్రైస్ వేసి 2 కప్పు నీరు వేసి పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి నెయ్యి వేయాండి మూతపెట్టి 10 నిమిషాలు ఆవిరిపై ఉడికించాలి. మంటను 20 నిమిషాలు ఆవిరి మీద ఉంచండి. తర్వాత ఫ్రై చేసిన ఉల్లిపాయ పై నుంచి గార్నిష్ చేయండి.

**బ్రౌన్ రైస్ దోశ..** అరకప్పు బ్రౌన్ రైస, కప్పు పెసరపప్పు, 2 టీ స్పూన్ల నెయ్యి, 1 స్పూన్ అల్లం మిర్చి పేస్ట్, 1 టీ స్పూన్ జీలకర్ర, అర టీ స్పూన్ ఇంగువ, అర టీ స్పూన్ పసుపు, 2 లవంగాలు, 3 నల్ల మిరియాలు, కొత్తిమీర తరుగు

**తయారీ విధానం..** బ్రౌన్రైస్, పెసరపప్పుని కలిపి కడగండి. అరగంట నీటిలో నానబెట్టండి. ప్రెజర్ కుక్కర్లో నూనె, నెయ్యి వేసి వేడయ్యాక జీలకర్ర వేసి వేయించాలి. తర్వాత కరివేపాకు వేసి అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా వేసి వేయించాలి. ఉల్లిపాయ వేసి ఫ్రై చేయండి. ఆపై మసాలాలాలు వేయండి. కూరగాయలు వేసి బాగా ఫ్రై చేయండి. ఇప్పుడు బ్రౌన్ రైస్, పప్పు వేసి నీరు వేసి ఉప్పు వేసి విజిల్ పెట్టి ఉడికించండి. కొత్తిమీరతో గార్నిష్ చేయండి.

# బిర్యానీలో వాడే 'ఈ' ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది..



మన భారతీయులకు బిర్యానీ అంటే మహా ప్రీతి. ఎక్కువ మంది బిర్యానీని ఇష్టపడటానికి కారణం సాధారణ వంటకాల కంటే భిన్నంగా తయారుచేయడం. బిర్యానీ అంత రుచిగా రావడానికి అందులో ఉపయోగించే వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు. మూలికలు. మూలికల్లో బిర్యానీ ఆకు ఒకటి. ఇది భారతీయ వంటకాల్లో విస్తృతంగా ఉపయోగించే ఒక రుచికరమైన పాక మూలిక. ఇది లారస్ నోబిలిస్ చెట్టు నుండి వచ్చినది. దీనిని తేజ్ పట్టా, మలబార్ లీఫ్, ఇండియన్ కాసియా, లారెల్ లీఫ్ మరియు ఇండియన్ బిర్యానీ లీఫ్ వంటి రకరకాల పేర్లతో పిలుస్తారు.

ఈ ఆకులో మీకు ఆశ్చర్యం కలిగించే ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా డయాబెటిస్ రోగుల్లో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయంటే నమ్ముతారా? అవును ఇది నిజం. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, 1-3 గ్రాముల బిర్యానీ ఆకులు నెల రోజుల్లో మధుమేహం మరియు గుండె జబ్బుల ప్రమాద కారకాలను తగ్గించడంలో సహాయపడతాయి.

భారతీయ వంటకాలలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ మసాలా సుగంధ ద్రవ్యంలో వివిధ ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ వ్యాసంలో, మధుమేహ వ్యాధిగ్రస్తులలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో బిర్యానీ ఆకు ఎలా సహాయపడుతుందో? తెలుసుకోవాలి.

బిర్యానీ ఆకుల్లో పోషకాలు ఈ బిర్యానీ ఆకులో టానిన్లు, ఫ్లేవనాయిడ్లు, ఫ్లేవోన్లు, లినాలూల్, యూజినాల్, ఆంథోసైనిన్స్ మరియు మిథైల్ చావికోల్ వంటి ఫైటోకెమికల్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. బిర్యానీ ఆకులలో విటమిన్ ఎ, ప్రొటీన్, ఐరన్, విటమిన్ సి, కాల్షియం, పొటాషియం, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సోడియం, కాపర్, జింక్, సెలీనియం, మాంగనీస్ మరియు ఫొలేట్ వంటి కొన్ని ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉన్నాయి.

HDL లేదా 'మంచి' కొలెస్ట్రాల్‌ను పెంచవచ్చు ఈ బిర్యానీ ఆకులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు, LDL లేదా చెడు కొలెస్ట్రాల్ మరియు మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులలో హెచ్‌డిఎల్ స్థాయిలను పెంచడంలో కూడా ఇది సహాయపడుతుందని ఒక అధ్యయనంలో తెలిపింది. ఈ బిర్యానీ ఆకులల్లో ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీ డయాబెటిక్ సమ్మేళనాలు ఉండటం దీనికి కారణం. 1-3 గ్రాముల బిర్యానీ ఆకులను నెల రోజుల పాటు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు జరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. బిర్యానీ ఆకులను నేరుగా తిననప్పటికీ,ఈ హెర్బ్ ను వంటల్లో అదనపు రుచి , సువాసన కోసం జోడించడం వల్ల యాంటీ-డయాబెటిక్ ప్రభావం తదుపరి 10 రోజుల వరకు ఉంటుంది. అందువల్ల గ్లూకోజ్ స్థాయిలపై దాని దీర్ఘకాలిక ప్రభావాన్ని సూచిస్తుంది.

డయాబెటిక్ రోగుల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ ను తగ్గించవచ్చు డయాబెటిక్ రోగుల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది నిర్దిష్ట ఆహారం లేదా భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ హెచ్చుతగ్గులపై ప్రభావాన్ని సూచిస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, ఆరు శాతం బిర్యానీ ఆకుల పొడిని కలిగి ఉన్న కుకీలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు గ్లైసెమిక్ ఇండెక్స్ ను తగ్గించడంతో రుచికరమైన మరియు సంతృప్తికరమైన ఆహార పదార్థంగా ఉంటాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది, ఇంకా కడుపుకు సంబంధించి జీర్ణశయాంతర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దాని వినియోగం తర్వాత షుగర్ స్పైక్‌లను నివారిస్తుంది. అందువల్ల, ఇంట్లో వండే ఆహారాల్లో బిర్యానీ ఆకు లేదా దాని పొడి రూపాన్ని జోడించడం వలన దాదాపు అదే ప్రభావాన్ని అందించవచ్చు మరియు మధుమేహాన్ని నియంత్రించడంలో లేదా షుగర్ లెవల్స్ పెరగకుండా మెయింటైన్ చేయడంలో సహాయపడుతుంది.

ఇన్సులిన్ విడుదలకు సహాయపడవచ్చు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ప్యాంక్రియాటిక్ బీటా కణాలను దెబ్బతీస్తాయి మరియు హైపర్గ్లైసీమియాకు దారితీస్తాయి. శరీరంలో గ్లూకోజ్ స్థాయిలని నిర్వహించడానికి ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్యాంక్రియాస్ బాధ్యత వహిస్తుంది. మరియు ప్యాంక్రియాటిక్ బీటా కణాలు నశించినప్పుడు, ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గవచ్చు. దెబ్బతిన్న బీటా కణాల నుండి ఇన్సులిన్ విడుదలను ప్రోత్సహించడంలో మరియు ఇన్సులిన్ లభ్యతను పెంచడంలో బిర్యానీ ఆకు సంబంధం కలిగి ఉంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ నుండి ప్యాంక్రియాస్‌కు నష్టం జరగకుండా కూడా నివారిస్తుంది.

మధుమేహంతో వచ్చే ఇతర సమస్యలను నివారించవచ్చు శరీరంలోని రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో అదుపు తప్పితే అది నాడీ వ్యవస్థ దెబ్బతినడం, గుండె జబ్బులు, కళ్ళు మసకబారడం, కంట్లో శుక్లాలు రావడం మరియు మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి సాంప్రదాయ మూలికైన బిర్యానీ రెగ్యులర్ వంటకాల్లో ఒక భాగం చేయండి. ఎందుకంటే ఇందులో ట్రైటెర్పెనాయిడ్స్, యూజినాల్ మరియు లినాలూల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. అవి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు ఉంటాయి.ఇవి రక్తంలో ఇన్సులిన్ లోపం మరియు తాపజనక కారకాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఇది మధుమేహాన్నిమంచిగా నిర్వహించడంలో సంబంధం కలిగి ఉంటుంది. మధుమేహాన్ని సరిగ్గా నిర్వహించినప్పుడు, దాని సమస్యల ప్రమాదం వాటంతట అవే తగ్గుతాయి.


బిర్యానీ ఆకుతో పాటు ఇతర యాంటీ డయాబెటిక్ మూలికలు కొన్ని సాధారణ మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలలో ఉండే యాంటీ-డయాబెటిక్ ప్రభావాల మూల్యాంకనంపై ఆధారపడిన ఒక అధ్యయనంలో కేవలం బిర్యానీ ఆకు, లికోరైస్ మరియు థైమ్ మాత్రమే ప్రధాన సమ్మేళనాలుగా గుర్తించబడ్డాయి. అవి శరీర కణాలలోని మొత్తం 18 ప్రొటీన్ లక్ష్యాలను సమర్థవంతంగా నియంత్రిస్తాయి. మధుమేహం ప్రభావాలు, గ్లూకోజ్ మరియు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గిస్తాయి. ఇది మధుమేహం నివారణ మరియు నిర్వహణలో బిర్యానీ ఆకుల యాంటీ-డయాబెటిక్ మెకానిజమ్స్ గురించి మాట్లాడవచ్చు.

బిర్యానీ ఆకు టీ బిర్యానీ లీఫ్ టీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు వారి షుగర్ లెవల్స్‌ను నియంత్రించడానికి ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని దీన్ని ఎలా తయారుచేయాలో చూద్దాం. కావల్సినవి: 2-3 బిర్యానీ ఆకులు 2 - కప్పుల నీరు 1/4 స్పూన్ పంచదార లేదా తేనె లేదా బెల్లం పాలు (అవసరం అయితే)

తయారుచేయు విధానం: 1. ఒక గిన్నెలో నీరు పోసి, బిర్యానీ ఆకులు చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి వేయాలి. 2. ఈ మిశ్రమాన్ని సుమారు 5-10 నిమిషాలు ఉడకబెట్టండి. 3. మీరు బిర్యానీ ఆకులకు బదులుగా ఒక టీస్పూన్ బిర్యానీ ఆకుల పొడిని కూడా ఉపయోగించవచ్చు. 4. మూత మూసివేసి, మంట తగ్గించి, మీడియం మంట మీద 10 నిమిషాలు ఉడకనివ్వండి. 5. 10 నిముషాల తర్వాత స్టౌ ఆఫ్ చేసి, టీని 2-3 నిమిషాలు చల్లబరచండి. 6. తరువాత, ఆకులను వడకట్టి టీని ఒక కప్పులో పోయాలి. 7. మీరు ప్లెయిన్ గా తాగడం ఇష్టపడకపోతే, మీకు కావాలంటే అందులో చక్కెర మరియు పాలు జోడించండి. అంతే ఇప్పుడు వేడి వేడి బిర్యానీ లీఫ్ టీ సిద్ధంగా ఉంది. వేడిగా త్రాగండి.

గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి డయాబెటిక్ డైట్‌లో బిర్యానీ ఆకులు గొప్ప ప్రయోజనకారిగా ఉంటుంది.. ఈ హీలింగ్ హెర్బ్‌ని ఎలా జోడించాలి మరియు దాని ప్రయోజనాలను ఎలా పొందాలి, అనే విషయంపై మీ వైద్యుడిని సంప్రదించండి.

# ప్రాణహాని కలిగించే బ్యాక్టీరియా వల్ల ఎలాంటి వ్యాధులు వస్తాయి



మానవులలో వివిధ రకాల ఇన్ఫెక్షన్లు సాధారణంగా వైరస్లు మరియు బాక్టీరియా వలన సంభవిస్తాయి. అందుకు ఒక చిన్న ఉదాహరణ 2019 నుంచి ఇప్పటి వరకు మనల్ని భయపెట్టిన కరోనా వైరస్. కొన్ని సందర్భాల్లో వైరల్ మరియు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను మనం పెద్దగా పట్టించుకోము. అందుకే కొన్నిసార్లు అది ప్రాణాపాయం కూడా కావచ్చు. కాబట్టి ప్రారంభ దశలోనే సరైన వ్యాధిని గుర్తించి చికిత్స చేయించుకోవడం మంచిది. వైరస్ , బాక్టీరియా రెండూ ఒకే-కణ సూక్ష్మజీవులు. అవి భూమిపై వ్యాధులను మరియు మానవ మనుగడను కలిగిస్తాయి.

ఈ మధ్య జరిపిన ఒక అధ్యయనంలో, భూమిపై దాదాపు ఐదు మిలియన్ ట్రిలియన్ ట్రిలియన్ (30 సున్నాలతో ఐదు)ల బ్యాక్టీరియా ఉన్నట్లు అంచనా వేయబడింది. అయితే ఇతర అధ్యయనాలు మాత్రం మొత్తం బ్యాక్టీరియా జాతులలో 1-5 శాతం మాత్రమే వ్యాధికారకమని, అవి మానవ అనారోగ్యానికి, మరణానికి కారణమవుతాయని సూచిస్తున్నాయి. ఈ కథనంలో, మీరు బ్యాక్టీరియా వల్ల కలిగే కొన్ని సాధారణ వ్యాధులు మరియు వాటి లక్షణాలను తెలుసుకోవచ్చు.

**విష ఆహారము:** ఫుడ్ పాయిజనింగ్ అనేది బాసిల్లస్ సెరియస్, క్లోస్ట్రిడియం బోటులినమ్, ఎస్చెరిచియా కోలి, సాల్మోనెల్లా ఎస్‌పిపి వంటి వివిధ రకాల ఫుడ్‌బోర్న్ పాథోజెనిక్ బ్యాక్టీరియా వల్ల వస్తుంది. కొన్ని వైరస్లు మరియు పరాన్నజీవులు ఈ సంక్రమణకు ప్రధాన కారణం. అయినప్పటికీ, చాలా వరకు వ్యాప్తి బ్యాక్టీరియా ఏజెంట్ల వల్ల సంభవిస్తుంది. ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు వికారం, వాంతులు, అతిసారం, జ్వరం మరియు కడుపు నొప్పి.

**పొక్కు కట్టడం:** ఒక కాచు లేదా ఫ్యూరంకిల్ అనేది చీముతో నిండిన బ్యాక్టీరియా సంక్రమణం. ఇది సాధారణంగా స్టైఫిలోకాకస్ ఆరియస్ బ్యాక్టీరియా వల్ల వస్తుంది. మానవుల ముక్కు రంధ్రాలలో సాధారణంగా ఈ బ్యాక్టీరియా ఉంటుంది. బ్యాక్టీరియా సాధారణంగా సమస్యలను కలిగించదు. కానీ తగ్గిన రోగనిరోధక శక్తి పొక్కులకు కారణమవుతుంది. మొటిమలు సాధారణంగా పెద్ద పసుపు చీముతో నిండిన మొటిమలుగా వర్ణించబడతాయి. వాటిని తాకినప్పుడు అవి గాయాలుగా మారుతాయి. ఇది కొందరిలో జ్వరం మరియు అలసటను కూడా కలిగిస్తుంది.

**గొంతు మంట:** స్ట్రెప్టోకోకస్ పయోజెన్స్ లేదా గ్రూప్ A స్ట్రెప్టోకోకస్ బాక్టీరియా వల్ల కలిగే బ్యాక్టీరియా సంక్రమణ వల్ల గొంతు నొప్పి లేదా స్ట్రెప్ థ్రోట్ వస్తుంది. ఈ బాక్టీరియా మానవ-నిర్దిష్ట వ్యాధికారక మరియు మానవులలో తేలికపాటి నుండి ప్రాణాంతక అంటువ్యాధులకు కారణమవుతుంది. స్ట్రెప్ థ్రోట్ కు కొన్ని లక్షణాలు గొంతు నొప్పి, దురద మరియు ఇన్ఫెక్షన్ .

**నిరంతర దగ్గు:** కోరింత దగ్గు (పొడిదగ్గు) లేదా పెర్టుసిస్ అనేది బోర్డెటెల్లా పెర్టుసిస్ అనే బాక్టీరియం వల్ల కలిగే అత్యంత అంటువ్యాధి. దాని వ్యాక్సిన్ కనుగొనబడక ముందు, పెర్టుసిస్ ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పిల్లలలో మరణానికి ప్రధాన కారణం అని అధ్యయనాలు చెబుతున్నాయి. కోరింత దగ్గు యొక్క లక్షణాలు సాధారణంగా అలసట, జ్వరం మరియు వేగవంతమైన దగ్గు మరియు గురకతో పునరావృతమయ్యే శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌లను కలిగి ఉంటాయి.

**అతిసారం:** బాక్టీరియా మరియు వైరస్‌ల వల్ల డయేరియా రావచ్చు. అతిసారం ఉన్న చాలా మంది రోగులు ప్రయోగశాల పరీక్ష అవసరం లేని తీవ్రమైన లక్షణాలను కలిగి ఉంటారు. మరియు కొన్ని దీర్ఘకాలిక విరేచనాలు క్లోస్ట్రిడియం డిఫిసిల్ అనే బ్యాక్టీరియా వల్ల సంభవించవచ్చు మరియు రక్తపు మలం లేదా ఇతర తీవ్రమైన లక్షణాలకు కారణం కావచ్చు. విరేచనాలు తరచుగా వదులుగా ఉండే మలం, నీటి మలం మరియు కడుపు నొప్పితో కూడి ఉంటాయి.

**సెల్యులైటిస్:** బాక్టీరియం స్ట్రెప్టోకోకస్ ప్యోజెనెస్ వల్ల కలిగే సాధారణ బాక్టీరియల్ చర్మ సంక్రమణకి గొడుగు కింద సెల్యులైటిస్ వస్తుంది. ఇది స్ట్రెప్ థ్రోట్ ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. ఈ పరిస్థితి ఎక్కువగా మధ్య వయస్కులు మరియు వృద్ధులలో సంభవిస్తుంది. బాక్టీరియల్ స్కిన్ ఇన్ఫెక్షన్ యొక్క కొన్ని లక్షణాలు ఎడెమా, సున్నితత్వం, వేడి, ఎరుపు మచ్చలు, నొప్పి, బొబ్బలు మరియు జ్వరం. సెల్యులైటిస్ అనేది సాధారణంగా చర్మ గాయాలు, కీటకాలు కాటు మరియు చర్మ ఇన్ఫెక్షన్లు వంటి చర్మ సంబంధిత సమస్య ఫలితంగా వస్తుంది.

**గ్యాస్ట్రిటిస్:** ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ట్రిటిస్‌కు అత్యంత సాధారణ కారణం హెలికోబాక్టర్ పైలోరీ (H. పైలోరీ) బ్యాక్టీరియా. పరిస్థితి తీవ్రంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు మరియు పొగాకు ధూమపానం, మద్యపానం, స్టెరాయిడ్ల వాడకం, స్వయం ప్రతిరక్షక స్థితి, రేడియేషన్, క్రోన్'స్ వ్యాధి లేదా ఇతర సామాజిక ఆర్థిక మరియు పర్యావరణ అపరిశుభ్ర పరిస్థితుల ఫలితంగా ఉండవచ్చు. ఆకస్మిక పొత్తికడుపు నొప్పి, వాంతులు, అజీర్ణం, వికారం మరియు పొత్తికడుపు పైభాగం నిండిన అనుభూతి వంటి లక్షణాలు గ్యాస్ట్రిటిస్ యొక్క లక్షణాలు.

**గోనేరియా:** గోనేరియాకు కారణమయ్యే బాక్టీరియా వ్యాధికారక నీసేరియా గోనోరియా. గోనేరియా అనేది లైంగికంగా సంక్రమించే వ్యాధి. మరియు ఇది యువతలో ఎక్కువగా కనిపిస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ పరిస్థితి పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధి మరియు వంధ్యత్వం వంటి సమస్యలను కలిగిస్తుంది. గోనేరియా యొక్క కొన్ని లక్షణాలు యోని ఉత్సర్గ, పెల్విక్ నొప్పి మరియు మూత్రవిసర్జన సమయంలో నొప్పి.

ఓటిటిస్ మీడియా సాధారణంగా స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హేమోఫిలస్ ఇన్ఫ్లుఎంజా మరియు మోరాక్సెల్లా క్యాతరాలిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఇది చెవి ఇన్ఫెక్షన్. ఇది 95 శాతం స్థాయికి సంబంధించినది. ఈ పరిస్థితి 6-24 నెలల మధ్య పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. ఓటిటిస్ మీడియా యొక్క లక్షణాలు నిద్రలేమి, చెవి నొప్పి, జ్వరం మరియు వినికిడి సమస్య.

బాక్టీరియా ప్రతిచోటా కనిపిస్తుంది. నేల మరియు నీరు వనరులతో సహా వివిధ ఉష్ణోగ్రత తీవ్రతలలో జీవించగలదు. యాంటీబయాటిక్స్ అనేక బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స యొక్క మొదటి లైన్. పైన పేర్కొన్న బాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ల ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్స కోసం వైద్య నిపుణుడిని సంప్రదించాలి.

# డయాబెటిస్ లేదా షుగర్ ఉన్న వారు టీ, కాఫీలు తాగవచ్చా ?




సాధారణంగా చాలా మందికి ఉదయం నిద్రలేవగానే టీ మరియు కాఫీ తాగందే ఆ రోజు ప్రరంభం కాదు. అయితే కెఫిన్ అధికంగా ఉన్న కాఫీ తాగకూడదని, అది ఆరోగ్యానికి హానికరమైనదని చాలా మంది అభిప్రాయపడతారు. అయితే కాఫీ ఆరోగ్యానికి మంచిదేనని మరికొందరు అంటున్నారు.

కానీ, రెగ్యులర్ గా కాఫీ తాగేవారు కాఫీలో ఉండే కెఫిన్ కంటెంట్ గురించి కొంచెం ఆలోచించాల్సిందే. ఎందుకంటే కెఫిన్ కంటెంట్ శరీరంలోనికి ఎక్కువగా చేరితే అది ఆరోగ్యానికి ఎక్కువ దుష్ప్రభావాలను కలిగిస్తుంది . సాధారణ ప్రజలకంటే మధుమేహగ్రస్తుల్లో ఈ సందేహం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, డయాబెటిస్ ఉన్న వారు కాఫీ తాగవచ్చా లేదా అనే విషయాన్నిమీరు ఈ కథనంలో తెలుసుకుంటారు.

కెఫిన్ కంటెంట్ డయాబెటిస్ ఉన్న వారు వారి రెగ్యులర్ డైట్ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిదని వైద్యులు చెబుతుంటారు ముఖ్యంగా ఉదయాన్నే నిద్రలేవగాని పర కడుపుతో అందులో పంచదార కలిపిన టీ, కాఫీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఎందుకంటే రెండింటిలోనూ కెఫిన్ అధిక మోతాదులో ఉంటుందని అంటున్నారు.

అధ్యనం ఏం చెబుతుంది అలాగే కొన్ని అధ్యయనాల ప్రకారం డయాబెటిస్ ఉన్న వారు మితంగా కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నాయి. ఎందుకంటే డయాబెటిస్ ఉన్న వారు రెగ్యులర్ కాఫీ తాగడం వల్ల కాఫీలో కెఫిన్ కంటెంట్ రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరగకుండా నిరోధిస్తుందని మరియు మధుమేహాన్ని అదుపులో ఉంచుతుందని వారు తమ అధ్యయనంలో వెల్లడించారు.

పంచదార కలపకుండా రోజుకు ఒకసారి కాఫీ తాగవచ్చు కెఫిన్ కంటెంట్ ఉన్న కాఫీ మరియు టీని పంచదార కలపకుండా రోజుకు ఒక సారి మితంగా తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ పెరగకుండా నిరోధిస్తుందని వెల్లడించారు.

కొన్ని అధ్యయనాల్లో అంతే కాకుండా డయాబెటిస్ లేనివారు కూడా రెగ్యులర్ గా కాఫీ తాగితే రానున్న రోజుల్లో ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధి వచ్చే అవకాశం చాలా తక్కువని కొందరు అభిప్రాయపడుతున్నారు.

కెఫిన్ పానీయాలతో జాగ్రత్త మీరు ఇప్పటికే మధుమేహంతో బాధపడుతున్నట్లయితే. ఇటువంటి కెఫిన్ పానీయాలతో జాగ్రత్తగా ఉండండి. మరీ ముఖ్యంగా రోజూ తీసుకునే టీ-కాఫీలో చక్కెరను కలపకూడదు. లేకపోతే, రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది మరియు మధుమేహం నియంత్రణలో ఉండదు.

ఆఖరి మాట డయాబెటిస్ ఉన్న వారు ఉదయం టీ, కాఫీలకు బదులుగా , నిద్రలేచిన వెంటనే గోరు వెచ్చని నీళ్ల తాగడం అలవాటు చేసుకుంటే, శరీరం డీహైడ్రేషన్ కు గురి కాకుండా ్ంటుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సక్రమంగా నిర్వహించబడుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

# గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ఎంపీ సత్యవతి దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవ సందర్భంగా గౌరీ పరమేశ్వరులను శనివారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి ,విష్ణుమూర్తి దంపతులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ దంపతులను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవిశంకర్ కమిటీ సభ్యులు బి.ప్రసాద్ , రౌతు సతీష్ , ఉగ్గిన అప్పారావు కోశాధికారి ఉమా ,జాయింట్ సెక్రెటరీ కరణం గౌరీష్ , గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను వినియోగించుకోండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ఎలమంచిలి లో అంగన్వాడీ కేంద్రాన్ని, పౌరసరఫరాల స్టాక్ పాయింట్ ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పేదలకు ముఖ్యంగా స్త్రీలకు పిల్లలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత బియ్యం పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందుతుందని అడగగా స్త్రీలు అందుతుందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వహణ సంతృప్తికరంగా ఉందని, అయితే రికార్డుల నమోదు మెరుగుపరుచుకోవాలని చెప్పారు. సివిల్ సప్లై స్టాక్ పాయింట్ లో స్టాక్ ను రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వీటిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

PUB/0074

**ఇ- వేలం నోటీస్ నెం. బిజెడ్ఎ-12-2022-23, తేది : 18-01-2023**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వారు వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా 18 సంవత్సరముల వయస్సు పై బడిన భారత జాతీయుల నుండి మరియు కంపెనీలు, ఫర్ముల నుండి విజయవాడ డివిజన్ యందలి దిగువ తెలిపిన రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు, క్యాటరింగ్ అండ్ ఎస్ఎల్ఆర్ లీజింగ్ కాంట్రాక్టులు ప్రదానం చేయుట కొరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.
ఈ-వేలం షెడ్యూలు దిగువ ఇవ్వబడినది. ఈ వేలంలో ఒసగబడు ఆస్తుల వివరములు ఐఆర్ఈపీఎస్ వెబ్‌సైట్ యందు చూడవచ్చును.

| కాంట్రాక్టు తరహా | వేలం యందు ఒసగబడు లాట్‌ల సంఖ్య | వేలం షెడ్యూల్ తేది మరియు తెరచు సమయం |
|---|---|---|
| క్యాటరింగ్ | విజయవాడ డివిజన్ యందు స్పెషల్ మైనర్ యూనిట్లు ప్రదానం చేయు స్టేషన్లు : బాపట్ల, నరసాపూర్, ఏలూరు, భీమవరం టౌన్, మచిలీపట్నం, టౌన్, మచిలీపట్నం, కాకినాడ టౌన్ మరియు భీమవరం | 27/01/2023 గం. 11.00లకు |
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | విజయవాడ డివిజన్ యందు పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు ప్రదానం చేయు స్టేషన్లు : తాడేపల్లి గూడెం, నెల్లూరు తూర్పు వైపు, నిడదవోలు, కొవ్వూరు, పిఠాపురం, గోదావరి, ఆకివీడు, తరిగొప్పుల, భీమవరం టౌన్, అత్తిలి, తుని, ఒంగోలు, నిడదవోలు, వేదాయపాలెం, కాకినాడ పోర్టు మరియు భీమవరం తూర్పు వైపు. | 27/01/2023 గం. 14.00లకు |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | Train No 12743 - (FSLR1) | 30/01/2023 గం. 11.00లకు |
| | Train No 12744 - (FSLR1) | |
| | Train No 12787 - (FSLR1), (RSLR1) | |
| | Train No 17206 - (FSLR1), (RSLR1) | |
| | Train No 22702- (FSLR1) | |
| | Train No 17221 - (FSLR1) | |
| | Train No 17211- (FSLR1) | |
| | Train No 12709 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17231- (FSLR1), (RSLR1) | |
| SLR Leasing | Train No 12711 - (FSLR2), (RSLR1) | 31/01/2023 గం. 11.00లకు |
| | Train No 12713 - (FSLR1), (FSLR2), (RSLR1), | |
| | Train No 12718 - (FSLR1), (FSLR2), | |
| | Train No 12749 - (FSLR1), (RSLR1), | |
| | Train No 17225 - (FSLR1),(FSLR2), ( RSLR1) | |
| | Train No 17219 - (FSLR1), (RSLR1), | |
| SLR Leasing | Train No 12755- (FSLR1), (FSLR2) | 01/02/2023 గం. 11.00లకు |
| | Train No 12747- (FSLR1), (FSLR2) , (RSLR1) | |
| | Train No 17330- (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17210- (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17644- (FSLR1 ), (FSLR2), (RSLR1) | |
| SLR Leasing | Train No.12078- (FS LR1) | 02/02/2023 గం. 11.00లకు |
| | Train No 12795- (FSLR1) | |
| | Train No 17250 -(FSLR1),(FSLR2),(RSLR1) | |
| | Train No 17282-(FSLR1), (FSLR2),(RSLR1) | |
| | Train No 17255 -(FSLR1),(FSLR2), (RSLR1) | |
| | Train No 17208 -(FSLR1),(RSLR 1) | |
| | Train No 17215 -(FSLR1) | |

1. ఈ-టెండరులో పాల్గొను వారు డిజిటల్ సిగ్నేచర్ పొంది ఉండుట బాధ్యతగా భావించవలెను.
2. బిడ్డరు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు కరెంట్ అకౌంట్ కల్గి యుండి ఐఆర్ఈపీఎస్‌లోని ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌కు అనుసంధానం చేయవలెను.
3. ఈ-వేలం కొరకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, మరియు భారతీయ రైల్వేల యొక్క ఏదైనా రైల్వే డివిజన్ యందు ఏ వేలంలోనైనా పాల్గొనుటకు భౌగోళిక అడ్డంకులు ఉండవు.
4. ఈ-ఆక్షన్‌కు తేదీలు టైమ్ స్లాట్‌లు పైన లభించు విధంగా ఈ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్ ఐఆర్ఈపీఎస్ దరఖాస్తు యందు (www.ireps.gov.in) యందు కలవు. దయచేసి గమనించి తదనుగుణంగా వేలం యందు పాల్గొనవలెను.
ఈ-వేలం సందర్భంగా ఐఆర్ఈపీఎస్ పోర్టల్ యందు ఏవైనా ఆటంకములు తలెత్తినచో రైల్వే అధికార యంత్రాంగం బాధ్యత వహించదు. ఐఆర్ఈపీఎస్ దరఖాస్తు (www.ireps.gov.in) యందు హోం పేజిలో ఎడమ నేవిగేషన్ బార్ వద్ద లభించు లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మ్యాన్యువల్‌ను చదివి బిడ్డర్లు అర్థం చేసుకొని ఈ-వేలం విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A0113 ఎస్ఆర్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ


# నారా లోకేష్ యువగళం..వైసీపీని గద్దె దింపే రణభేరీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర,అరాచక వైసీపీ సర్కారుని గద్దె దింపే రణభేరీ అని పీలా గోవింద్, ప్రకటించారు.శనివారం అనకాపల్లి పీలా గోవింద్ సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో తెలుగు యువత నాయకులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి యువగళం లోగోని పీలా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని యువత కోసం,రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేష్ చేసే యువగళం పాదయాత్రతో వైసీపీ గుండెల్లో నిద్రపోతామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతకు రెండు లక్షల 33 వేల ఉద్యోగాలు ఇస్తానన్నారు, డీఎస్సీ అన్నారు ఒక్క ఉద్యోగం ఇచ్చేది లేదు, ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నారు యువతను పచ్చి మోసం చేశారు, ప్రతి వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారు, ఒక్కటి కూడా నెరవేర్చలేదు, అదే అన్ని వర్గాల గొంతుక యువగళం అని తెలియజేశారు.బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు నిర్వహించిన మీకోసం పాదయాత్రలో ఏ విధంగా భాగస్వాములు అయ్యామో అదేవిధంగా నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో భాగస్వాములు అవుతున్నామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు నిరంతర కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మరుపు రెడ్డి సత్యనారాయణ, మల్ల సంతోష్, ఎస్. భాను చందర్ (అఖి) ,పార్టీ సీనియర్ నాయకులు బొడ్డేడ జోగి నాయుడు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, నందారపు సూరిబాబు, తలారి ప్రసాద్,బొడ్డేడ యశ్వంత్ శర గడం శాంతారామ్,ఆకుల నానాజీ, రమణ,పెంటకోట శ్రీనివాసరావు, పవన్, నంద్యాల గణేష్, కోటి, జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధాని నరేంద్ర మోది మూడు నల్ల చట్టాల విషయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, అఖిలభారత వ్యవసాయ, గ్రామీణ, కార్మిక సంఘం(అయర్ల) జిల్లా కార్యదర్శి పి. సంగం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పార్వతీపురం మండలం, కృష్ణపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ,పంజాబ్ సరిహద్దుల్లో రైతులు 13 నెలలపాటు నిరశన కార్యక్రమాలు నిర్వహించి కొన్ని వందల ప్రాణాలు పణంగా పెట్టారని తెలిపారు. ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్ర మోది దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నామని ప్రకటించి రైతులకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పిస్తామని, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రైతులపై కేసులు ఎత్తివేస్తామని , చనిపోయిన రైతు కుటుంబాలును ఆర్థికంగా ఆదుకుంటామని హామీలిచ్చి గాలికొదిలేసారని అన్నారు. దీనికి నిరసనగా జనవరి 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో రైతు సంఘాల నాయకులు ఆధ్వర్యంలో రైతులు ర్యాలీలు నిర్వహించబోతున్నారని, ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ మద్దతు ప్రకటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయబోతుందని ప్రకటించారు. కార్యక్రమంలో గ్రామ యువత, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## 997 కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన పోలీస్ నియామక మండలి

**అమరావతి:** పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఉద్దేశించిన ప్రిలిమినరీ పరీక్షకు సమయపాలనను కచ్చితంగా పాటించాలని పోలీసు నియామక మండలి నిర్ణయించింది. నిర్ణీత సమయానికి కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకేంద్రంలోకి అనుమతించరనే విషయాన్ని అభ్యర్థులు గుర్తుంచుకోవాలని స్పష్టం చేసింది.

రాష్ట్రంలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు మొత్తం 5.03 లక్షలమంది దరఖాస్తు చేశారు. ఈ పోస్టుల భర్తీకి ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 997 కేంద్రాల్లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ పరీక్షకు పోలీసు నియామక మండలి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులకు కొన్ని కీలక సూచనలు చేసింది. అవి..

అభ్యర్థులు ఒకరోజు ముందుగానే తమ పరీక్షకేంద్రాన్ని సందర్శించి నిర్ధారించుకోవాలి.

అభ్యర్థులను ఆదివారం ఉదయం 9 గంటల నుంచి పరీక్షకేంద్రంలోకి అనుమతిస్తారు.

ఉదయం 10 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షకేంద్రంలోకి అనుమతించరు.

మొబైల్ ఫోన్/సెల్యూలార్ ఫోన్, ట్యాబ్/ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు/రికార్డింగ్ పరికరాలు, కాలిక్యులేటర్, లాగ్ టేబుళ్లు, వాలెట్, పర్సు, నోట్స్, చార్టులు, పేపర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షకేంద్రంలోకి అనుమతించరు. వాటిని పరీక్షకేంద్రం వద్దకు తీసుకురాకూడదు. వాటిని భద్రపరిచేందుకు పరీక్షకేంద్రం వద్ద ఎలాంటి ఏర్పాట్లు ఉండవు. ? అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డు, రేషన్ కార్డు వంటి ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలి.

హాల్‌టికెట్, బ్లూ/బ్లాక్ బాల్‌పాయింట్ పెన్ తీసుకురావాలి.

# వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో శుక్రవారం రాత్రి శ్రీ గౌరీ పరమేశ్వరుల 176వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే ఈ కార్యక్రమం నిర్వహించ బడింది ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న మళ్ల కాశీ విశ్వనాథం(చిన్నాజీ) భాగ్యలక్ష్మి దంపతులు, కుటుంబంసభ్యులు నిర్వహించబడింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులు శ్రీ గౌరీ పరమేశ్వరి అమృతవర్షిని పెతకంశెట్టి సుజాత శిష్య బృందం సభ్యులు కోలాటం నిర్వహించారు., ఈ కార్యక్రమంలో అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీ అయ్యప్ప భక్త బృందం పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రమణాజీ కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పెంటకోట సుబ్రహ్మణ్యం, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణా కేంద్రాన్ని పర్యవేక్షించిన తదేకం ఫౌండేషన్ సభ్యులు




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో తదేకం ఫౌండేషన్ వారి తోడ్పాటుతో జనసేనపార్టీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ మహిళా కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా సాధికారతలో భాగంగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని తదేకం ఫౌండేషన్ ప్రతినిధులు మాధవి, సుధా పర్యవేక్షించడం జరిగింది. గత నాలుగు నెలల నుండి సుమారు 150 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారు అందరూ చాలా నైపుణ్యంతో శిక్షణ పొందుతున్నారని మహిళల స్వయం ఉపాధికి ఉపయోగపడేలా శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తున్న చల్లా లక్ష్మి గారు అభినందనీయులని తదేకం ఫౌండేషన్ ప్రతినిదులు ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కుట్టుశిక్షణా కేంద్రంతో బాటు పలు సేవా కార్యక్రమములకు తోడ్పాటునందిస్తున్న తదేకం ఫౌండేషన్ ప్రతినిధులకు జనసేనపార్టీ తరుపున శ్రీమతి చల్లా లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసారు. తదేకం ఫౌండేషన్ ప్రతినిధులు మాధవిని, సుధాని కుట్టు శిక్షణ టీచర్ శ్రీలక్ష్మి మరియు శిక్షణ పొందుతున్న మహిళలు సాదర స్వాగతంతో సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ స్థానిక ప్రతినిది శ్రీ బీడీల రాజబాబు పలువురు జనసేనపార్టీ నాయకులు వీరమహిళలు పాల్గొనడం జరిగింది.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీమాత్రే నమః


పరమగురువుల దివ్యాశీస్సులతో



కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారు | బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్మానీ దాదాజీ గారు | మాస్టర్ సి.వి.వి. గారు | మాస్టర్ ఇ.కె. గారు | మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్. రావు గారు

**శ్రీ శక్తి పంచాయతన యాగ పూర్వక సౌందర్యలహరి ప్రవచన మహోత్సవములు**

ABC పార్క్, (వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్-6, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.





సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి

"బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే

తేది : 04-02-2023 నుండి తేది 12-02-2023 వరకు

ప్రతిరోజు సాయంత్రం గం॥ 6.30 నుండి గం॥ 8.30 వరకు "సౌందర్యలహరి ప్రవచనములు" నిర్వహించబడును

ప్రతిరోజు సాయంత్రం 5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును.

గమనిక : ప్రతిరోజు ఉదయం 8.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 వరకు విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టర్-6, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

| | |
|---|---|
| 04-02-2023 శనివారం | యాగశాల ప్రవేశం, ఋత్విక్ వరణం |
| 05-02-2023 ఆదివారం | పుత్రకామేష్ఠి హవనము |
| 06-02-2023 సోమవారం | సామూహిక శ్రీ రామ దేవుని వ్రతాలు |
| 07-02-2023 మంగళవారం | శ్రీ హనుమత్ పూజ |
| 08-02-2023 బుధవారం | సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతాలు |
| 09-02-2023 గురువారం | సౌందర్యలహరి శ్లోకపారాయణతో కూడిన కుంకుమార్చనలు, సామూహిక ఉపనయనములు. |
| 10-02-2023 శుక్రవారం | శ్రీ లలితా సహస్రనామ సామూహిక కుంకుమార్చనలు |
| 11-02-2023 స్థిరవారం | సామూహిక స్థిరవార శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వ్రతాలు |
| 12-02-2023 ఆదివారం | "మహా పూర్ణాహుతి" |

ఇట్లు
శ్రీ కందాళ వేంకటసత్యశ్యామ్
శ్రీమతి అరుణా గాయత్రి సెల్ : 9160885953
శ్రీమాత భక్త బృందం, విశాఖపట్నం.

# పూర్తి స్థాయిలో ఖరీఫ్ ధాన్యం సేకరణ చేయాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఖరీఫ్ సీజన్లో ధాన్నం సేకరణలో జిల్లా యంత్రాంగం తీసుకొన్న చొరవకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా రైతాంగం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జి డిఆర్ఓ హేమలతకు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందచేశారు.తక్షణమే ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ పున: ప్రారంబించాలని లక్ష్యంతో సంభంధం లేకుండా రైతువద్ద ఉన్న ధాన్య అంతటిని కొనుగోలు చేయాలని కోరుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం 2022-23 ఖరీఫ్ సాగు విస్తీర్ణం 71371 హెక్టార్లు నుండి సరాసరి ధాన్యం ఉత్పత్తి 3,18,734 మెట్రిక్ టన్నులలో 1.92 లక్షల మెట్రిక్ టన్లులు ధాన్యాన్ని వరిపంట పండిస్తున్న 88వేల మంది రైతులనుండి కొనుగోళ్లు చేస్తామని జిల్లా అధికారులు ప్రకటించియున్నారు. 2023 జనవరి 12 నాటికి సుమారఙ 1/72లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతులనుంచి సేకరించేసాము లక్ష్యం పూర్తికావస్తుంది అని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రకటించియున్నారు. రైతు కుటుంబాలు సంక్రాంతి పండగ చాలా ముఖ్యమైన పర్వదినం. ఆసమయంలో రైస్ మిల్లులు పనిచేయవు దానికి ఎవరూ కాదనలేము. కాని పండగయివారం రోజులు కావస్తున్నా ఇప్పటికీ తిరిగి ధాన్యం సేకరణ ప్రక్రియ పునః ప్రారంభం కాకపోవడంతోపాటు ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తి కావచ్చిందని సంభందిత అధికారుల ప్రకనటనలతో రైతులలో ఆందోళన కొనసాగుతున్నది. దానికితోడు ఆర్.బి.కేలలో ఆన్లైన్లో సైట్ ఓపెన్ కాకపోవడంతో రైతులు వద్ద ఉన్ ధాన్యం కొనుగోళ్లు చేస్తారో లేదో అనే అనుమానం రైతులను వెంటాడుతుంది. కావున తక్షణమే ఆన్లైన్ ప్రక్రియను పున: ప్రారంబించాలి అంతేకాదు రైతువద్ద ఉన్న ధాన్యంతంటిని కొనుగోళ్లు చేయాలి. దాన్యం సేకరణ లక్ష్యంలో పాతపద్ధతులను విడనాడాలి. ఎందుకంటే గతంలో ఏర్పడిన తమ అవసరాలకు రైతులు వద్ద సంవత్సరానికి సరిపడా ధాన్యం తాడిగింజల కోసం ఉంచుకొనే వారు అంతేకాదు విత్తనాల కొరకు కొంత దాన్నాన్ని తయారు చేసుకొనేవారు, ప్రస్తుతం పై పరిస్థితులు లేవు. కాలానుగుణంగా రైతులు పండించిన పంటను పూర్తిగా అమ్మివేయడం అవసరాలకు బియ్యాన్ని విత్తనాలను కొనుక్కోవడం పరిపాటి అయింది. జిల్లాలో సాగు అవుతున్న 72వేల హెక్టార్లకు గాను 5004 మెట్రిక్ టన్నులు అవసరంకాని నేడు రైతు తమధాన్యంలో కేవలం ఒక అంచనా ప్రకారం 2000 టన్నులుమించి తమస్వంత విత్తనం కట్టుకోవడం లేదు. తిండిగింజల కోసం సరాసరి 50 వేల మెట్రిక్టన్నులకు మించి రైతువద్ద ధాన్యాన్ని అదనంగా నిల్వ బెట్టుకోవడం లేదు. కావున పై గణాంకాలు ప్రకారం రైతులవద్ద సుమారు 1లక్ష టన్నులు వరకుధాన్యం కొనుగోలు చేయవలసి ఉన్నది. ప్రస్తుతం పాలకొండ, వీరఘట్టం మండలాల్లో 30వేల మెట్రిక్ టన్నుల దాన్నం రైతులవద్ద అమ్మకానికి సిద్దంగా ఉన్నారు, సాగు నీటి వనరు ఉన్న సీతానగరం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస తదితర మండలాలలో అపరాల పంట ఉండడం వలన పొలంలోని కుప్పలు ఫిబ్రవరిలో నూర్పులుచేస్తారు. కావున తమ వద్దఉన్న పంట అంతటిని సేకరించి రైతు దళార్ల మిల్లర్ల దోపిడీకి గురికాకుండా చూడాలని కోరుచున్నాం. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సంఘం నాయకులు ద్వారపూడి అప్పలనాయుడు, గుజ్జ జనార్ధన్ రావు,సిహెచ్ కేశవరావు,కె అప్పల నాయుడు, బి దుర్గారావు,ఎల్ నరసింహులు, సిహెచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఉదయం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఉత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అహ్వానం మేరకు వివిధ పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని పూజలు చేశారు .వీరిలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బి వ సత్యవతి , విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి వైసీపీ నేత దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే పీ లా గోవింద సత్యనారాయణ, వైసీపీ నేత దాడి రత్నాకర్, అనకాపల్లి మండల పరిషత్తు అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వి పైడారావు, కార్పొరేటర్ పీ లా లక్ష్మి సౌజన్య దంపతులు, జనసేన నేత ముక్క శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ వెంకటరమణ, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ దాడి మోహన్ రావు పాల్గొన్నారు. వేకువ జాము నుండి ప్రాంత మహిళలు ఆలయానికి తరలివచ్చి గౌరీ పరమేశ్వరుల దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారిని ఉంచారు. ఈ రథాన్ని కార్పొరేటర్ దంపతులు జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ లు, లీడర్ పత్రిక అధినేత రమణమూర్తి, ప్రముఖ వైద్యులు వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ శ్రీరామ్మూర్తి లు రథం లాగి జాతరను ప్రారంభించారు. జాతర సందర్భంగా నేల వేషాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొడ్డపు ప్రసాద్ కార్యదర్శి కోశాధికారి ఉమామహేశ్వరరావు ఉపాధ్యక్షులు లు రౌతు సతీష్ దోమ రావు రవి సహాయ కార్యదర్శులు చిరంజీవి రమణ, గౌరీష్ వాకాడ బాబు, మద్దాల కూర్మా రావు, బుద్ధి రెడ్డి మురళి, దొండ వెంకట రమణ కర్ర సత్తిబాబు, ప్రసాదుల శ్రీనివాసరావు ఉగ్గిన అప్పారావు అత్యధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు. జాతర సందర్భంగా పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# ఘనంగా బుడుమూరి గోవింద్ జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్ సి సెల్ అధ్యక్షులు బుడిమూరి గోవింద్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బుద్ధా వెంకన్న , విశాఖ పార్లమెంట్ ఇంచార్జి భరత్ , పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు . అనంతరం గోవింద్ అందరి సమక్షంలో కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ పరిధిలో ఎస్సీ ల అభ్యున్నతికి బుడు మూరి ఎంతగానో కృషి చేస్తున్నారని మరింత కృషిచేయవలసిన అవసరం ఇంక ఉందని. రానున్న ఎన్నికలలో పార్టీ బలోపేతనికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ , ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాన్, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు, గాడి సత్యం, గెడ్డవలస వెంకటరావు, బాలరాజు, అప్పాజీ, పల్లా ఉమారాణి, నూర్ జహాన్, ఈశ్వరరావు, తాతారావు, ఒమ్మి రాజు, తదితరులు బుడుమూరి గోవింద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబాకు హారతి ఇచ్చిన ఎమ్మెల్యే గంటా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ నాయకుడు బొలిశెట్టి శ్రీనివాసరావు స్వగృహంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి భజన కార్యక్రమంలో స్వామివారి విగ్రహం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామివారి వెండి పాదుకులకు ప్రత్యేక పూజలు చేసి, మాజీ విద్యాశాఖ మంత్రి విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మంగళ హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగంటా మాట్లాడుతూ మహిమాన్విత ప్రేమావతారి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారని ప్రపంచ మానవాళికి సత్య ధర్మ శాంతి ప్రేమలు నేర్పిన అవతార పురుషుడు సత్యసాయి బాబా అని అన్నారు, అనంతరం వారిరువురిని,ఆ ప్రాంత పెద్దలుశాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, పలకా రాము ఎడ్ల త్రినాధరావు శ్రీరామదాసు గోవిందరావు నడిపల్లి గణేష్ సాలాపు మోహన్ కోట్ని బాలాజీ, తాడి రామకృష్ణ, కోరుకొండ సాంబశివరావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కోట్ని రామకృష్ణ, తలారి లక్ష్మి ప్రసాద్, చందనాల ప్రసాద్, మహదాసు లోవరాజు, మారిశెట్టి శంకర్రావు కోట్ని రామకృష్ణ, దానబోయిన నీలకంతరావు, మల్ల శివన్నారాయణ, పోలాకి రమేష్, తిమ్మాపాత్రుని రమేష్, గేదెల వెంకటరావు బొలిశెట్టి లోకనాథ్ కసిరెడ్డి సూరిబాబు తిమ్మాపాత్రుని గణేష్, బొలిశెట్టి భాస్కరరావు,కల్లూరు శ్రీనివాసరావు, సయ్యపురెడ్డి శంకర్, బొలిశెట్టి సతీష్ అధిక సంఖ్యలో ఆ ప్రాంత యువకులు మహిళలు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్.పి. సూచనలతో అడిషనల్ ఎస్.పి. పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో కాకినాడ సి.సి.ఎస్. డి.ఎస్.పి. ఎస్. రాంబాబు నేతృత్వంలో 20-01-2023 వ తేదీన కాకినాడ సి.సి.ఎస్. బృందం ఆరుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి అనేక ప్రాంతాలలో దొంగిలించిన మోటార్ సైకిళ్ళు మరియు సైకిళ్ళ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు:

పట్టా హరీష్, A/27, నడకుదురు గ్రామం, కరప మండలం

యర్రంశెట్టి ఉపేంద్ర ఏ అఖిల్, A/19, అన్నమ్మ ఘాటీ సెంటర్, కాకినాడ.

కేశనకుర్తి శ్రీనివాసరావు, A/23, బి. ప్రతిపాడు గ్రామం, పిఠాపురం మండలం.

ధవలేశ్వరపు నాగ బాబు, A/27, తోటపేట, రామచంద్రపురం.

వైదాడి ధన శేఖర్, A/20, జగన్నాధపురం, సత్తెమ్మ తాడి చెట్టు సెంటర్, కాకినాడ.

ఎం.డి. షాజహాన్, A/46, రామచంద్రపురం. (సైకిళ్ళ దొంగ).

స్వాధీనం చేసుకొన్న 40 మోటార్ సైకిళ్ళ విలువ సుమారు రూ. 16,00,000- మరియు 10 సైకిళ్ళ విలువ సుమారు రూ. 50,000- వెరసి మొత్తం విలువ సుమారు రూ. 16,50,000- ఉంటుంది.

పై ఆరుగురు నేరస్తులు చెడు అలవాట్లకు బానిసలై, వారి సులభంగా డబ్బు సంపాదించాలని, అక్రమార్జన కోసం ఆశపడి సుమారు సంవత్సర కాలంగా మోటార్ సైకిల్స్ మరియు సైకిళ్ళ నేరాలకు పాల్పడుతున్న వారిని శ్రీ ఎస్.పి. గారు ఇచ్చిన పథకం ప్రకారం పట్టుకోవడం జరిగింది. వీరిని రిమాండు నిమిత్తం సంబంధిత కోర్టు కు పంపడం జరుగుతుంది.

పై ముద్దాయిలలో పట్టా హరీష్, A/27, నడకుదురు గ్రామం, కరప మండలం అనే ముద్దాయి గతంలో 2017 వ సంవత్సరంలో కాకినాడ 3వ పట్టణ పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ముద్దాయిగా అరెస్ట్ అయ్యి జైలు కి వెళ్లివచ్చాడు.

ఈ ముద్దాయిల ను పట్టుకోవడంలో మరియు చోరీ సొత్తు రికవరీ చేయడంలోనూ చురుకైన పాత్ర పోషించిన కాకినాడ సి.సి.ఎస్. డి.ఎస్.పి. ఎస్. రాంబాబు, సబ్-ఇన్స్పెక్టర్లు టి. క్రాంతికుమార్, పి.వి.ఆర్. మూర్తి, ఎ.ఎస్.ఐ.లు కే. గోవిందు, ఓ. పుల్లయ్య, కే.ధనరాజు, హెడ్ కానిస్టేబుల్ జి.నరసింగరావు, టి. శ్రీనివాసా వర్మ మరియు కానిస్టేబుళ్లు ఎస్. అంజనేయ స్వామి, పి. దుర్గ రాజు మరియు వి.ఎస్.కె.ఎస్.ఎస్. నాయుడు లను మరియు సాంకేతిక సహకారం అందించిన ఐ.టి. కోర్ టీం ఎస్.ఐ. రామకృష్ణ మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్.పి. యం.రవీంద్రనాథ్ బాబు గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# నేడు జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో ఆదివారం జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీవో) ఎం.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గం.లకు కాకినాడ నుంచి సూరంపాలెం, కోరంగి డైట్ కాలేజీ, పెద్దాపురం మహరాణి కాలేజీలతో పాటు దివిలి, చేబ్రోలుకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా తుని, ఏలేశ్వరం నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.


జనహిత మ్యాట్రిమోనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

వేదిక : రోటరీక్లబ్ హాల్, న్యూకోలనీ, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా



తేది : 29-01-2023, (ఆదివారం)

సమయం : ఉదయం గం. 8.00 ల నుండి ఉదయం గం. 11.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488